



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు 15


## బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- గణనాథుడి సాక్షిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
- అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 28): బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలలో స్థానిక శాసన సభ్యురాలు సబితా రెడ్డి,తనయుడు కౌశిక్ రెడ్డి ప్రజా ప్రతినిధులు హాజరై ఆ గణనాథుని ఆశీస్సులు పొందారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ప్రత్యక్షించిన భారీ గణనాథుడికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెతో పాటు పటోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి కూడ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గణనాథుడి సాక్షిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బాలాపూర్ బీసీ యూత్ గణనాథుడి దగ్గర కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన చారి, చిగురింత శ్రీరామ్ రెడ్డి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, మున్న జూకంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, కొప్పుల రాజు, తిమ్మని గిరీష్, వంగేటి అశ్విన్ రెడ్డి, ఏల్మటి సుమంత్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్



అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు స్థానిక నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## జంట జలాశయాలలో పెరిగిన వరద

- ఉస్మాన్ సాగర్‌కు గంట గంటకు పెరుగుతున్న వరద ఉధృతి
- ఈసీ మూసి పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన జలమండలి అధికారులు





గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జంట జలాశయాల్లో వరద ఉధృతి పెరిగింది. ఉస్మాన్ సాగర్ కు గంట గంటకు పెరుగుతున్న వరద నీటి ప్రవాహం. ఉస్మాన్ సాగర్ లోకి 900 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో .అధికారులు అప్రమత్తమై 8 గేట్లను మూడు అడుగుల ఎత్తు తెరిచి 3600 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదిలారు. హిమాయత్ సాగర్ జలాశయంలోకి 2500 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరడంతో 3 గేట్లను మూడు అడుగుల ఎత్తులో తెరిచి 2300 క్యూసెక్కుల నీటిని ఈసీలోకి వదిలారు. ఈసీ మూసి లోకి నీటిని వదలడంతో పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి తరలి వెళ్లాలన్నారు. భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉండడం వలన మరిన్ని గేట్లను తెరిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### యూరియా దుర్వినియోగం కాకుండా

## కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి...

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28): యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్టల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. మిగతా 3లో



## కోట్‌పల్లి వాగులో గల్లంతైన వ్యక్తి

- గజ ఈతగాళ్లతో ముమ్మరంగా గాలింపు చర్యలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ధారూర్ సిఐ రఘురాం



**కోట్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**
కోట్ పల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కోట్ పల్లి మండలానికి చెందిన చాకలి సంగమేశ్వర్ (35), ఇంటి నుంచి వెళ్ళి వాగులో గల్లంతయ్యారని భార్య చాకలి లక్ష్మి స్థానిక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసింది. మిగతా 3లో

## మూసి వాగు కబ్జా వెనుక ఇరిగేషన్ శాఖ అధికారులు

**- వికారాబాద్ ఇరిగేషన్ అధికారుల తీరే వేరు**

**- కళ్ళముందే వాగుల కబ్జాలు.. మౌనం వహిస్తున్న అధికారులు..**



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): వికారాబాద్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యానికి చెరువులు, వాగులు, నాలాలు కబ్జాలు అవుతున్నాయి. కళ్లముందే కబ్జాలు అవుతున్నప్పటికి అధికారులు మౌనం వహిస్తున్నారు. పురాతన వాగులను, నాలాలను కబ్జాదారులు కనుమరుగు చేస్తున్నారు. మిగతా 3లో

## రైతులకు యూరియా సరఫరాలో

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో రైతులకు ఇబ్బందులు
- యూరియా కోసం బారులు తీరిన రైతులు
- యూరియా అందక తిరిగి వెనక్కి వెళ్లిన రైతులు
- పోలీసుల చేతుల మీదగా టోకెన్ల పంపిణీ
- జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 28): రైతులకు సకాలంలో యూరియా సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతను సకాలంలో యూరియా పంపిణీ చేయకుండా రైతులను హరిగోస పెడుతున్నాయన్నారు.యూరియా కోసం రైతులు యూరియా కోసం ప్రతిరోజు ఉదయం నుంచి బారులు తీరుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మహేశ్వరం, కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద, రైతులు యూరియా కోసం క్యూ లైను కట్టడం చూసి యూరియా సమస్య గురించి సబితారెడ్డి రైతులను అడిగి తెలుసు కున్నారు. పోలీసుల చేత రైతులకు టోకన్లు అత్యంత దారుణమని అన్నారు. రైతుల నుంచి ఆధార్ కార్డు,భూమి పాస్ పుస్తకం జీరాక్స్ తీసుకొని స్లిప్ పద్ధతిలో యూరియాను సరఫరా చేస్తున్నారు.మరో ప్రక్క బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ వాన చినుకులు పడగానే అన్నదాతకు రైతు బంధు వేసే వారన్నారు.ప్రభుత్వం దగ్గర,వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర సరియైన సమాచారం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, సురసాని శేఖర్ రెడ్డి, యాలాల శ్రీనివాస్ మేఘనాథరెడ్డి, సామయ్య, ప్రకాష్ రెడ్డి, పారిజాతం, దీక్షిత్ రెడ్డి, నరేష్, మోహన్ పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణనాధుడు

★కొల్కులపల్లి రామలింగేశ్వరాలయంలో ప్రతిష్ఠించిన గణనాధుడి పూజల్లో కొల్కులపల్లి మాజీ ప్రజాప్రతినిధులు బికెఆర్ దంపతులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణనాధుడని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్కులపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు అన్నారు. గణనాధుడి అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో ఆనందమయ జీవనం సాగించాలని వారు ఆకాంక్షించారు. వినాయకచవితి పర్వదినంను పురస్కరించుకొని మంగళవారం కొల్కులపల్లి గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్టించిన గణనాధుడిని అనురాధకిషన్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా అర్చకులు మురుకుంట్ల రవికుమార్‌శర్మ ఆధ్వర్యంలో వారు స్వామివారికి తొలి పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవకమిటి ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు, భక్తులు మట్ట యాదయ్య, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలోని పేర్లను సరిచూసుకోండి



కొందుర్గు, మేజర్‌న్యూస్ (ఆగస్టు28): ఓటరు జాబితాల్లోని పేర్లను ప్రతి ఒక్కరు సరిచూ సుకోవాలని ఎంపిడివో లక్ష్మీ అనురాధ కోరారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో ఓటరు జాబితాలను ప్రదర్శించడం జరిగిందని, ఆయా గ్రామాల్లోని ఓటర్లు తమ పేర్లను, వార్డులను సరిచూసుకోవాలని, ఎవరివైనా పేర్లల్లో తప్పులున్నా, వార్డులు మారినా, చిరునామా మారినా, ఈనెల 30వ తేదీ లోపు సంబంధిత గ్రామ పంచాయితి కార్యదర్శికి గానీ, తమ కార్యాలయంలో గానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితి కార్యదర్శులకు ఓటరు జాబితాలను అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ గణపతి, పంచాయితి కార్యదర్శులు ఎం బాబయ్య, సి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 28): తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకోసం ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. గురువారం మండలంలోని 35 గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయంలో వార్డుల వారిగా ఓటర్ల జాబితాను ఎంపీడీవో సరిత, పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారు.దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల ఎంపీడీవోకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దృష్టికి తీసువచ్చి రాతపూర్వకంగా 28 నుంచి 30 తేది వరకు ఇవ్వవచ్చని ఎంపీడీవో తెలిపారు. మండలంలో 35 గ్రామ పంచాయతీలకు 312 వార్డులు,312 పోలింగ్ కేంద్రాలు, 51706 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఆమనగల్లు తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఫయియ్ ఖాద్రి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) ఆమనగల్లు నూతన తాసిల్దారుగా మహమ్మద్ ఫయీమ్ ఖాద్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన తాసిల్దార్ లలిత ఓ రైతు నుండి లంచం తీసుకోవడంతో ఇటీవలే ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విధితమే. ఆమె స్థానంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో యు ఎల్ సి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఫయీం ఖాద్రి ఆమనగల్లు నూతన తాసిల్దారుగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన ఆయనకు. కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## విఘ్నేశ్వరుడి కటాక్షం ప్రజలందరికి ఉండాలి

– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కటాక్షం ప్రజలందరికి ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. మైసిగండి గ్రామంలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవమండపాన్ని బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, స్థానిక నాయకులు, ఉత్సవకమిటి సభ్యులతో కలిసి ఆయన గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటి నాయకులు, జవహర్‌లాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, నాయకులు పాండు నాయక్, హిరాసింగ్ నాయక్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 28): ఆనార్యోగంతో బాధపడుతు మెరుగైన చికిత్సకై ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ అన్నారు.మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన కేతావత్ మంగ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్సపొంది స్థానిక నాయకులతో సీఎం రిలీఫ్ పండ్‌కు దర ఖాస్తు చేయగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో 51 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులకు అందించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలోఎస్సీసెల్ అధ్యక్షుడు జి.రవి,ఉపాధ్యక్షుడు కుమార్, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాజునాయక్, సీనియర్ నాయకులు దయ్యాలశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో నకిలీ డాక్యుమెంట్ల ముఠా బట్టబయలు

**● రూ.5 కోట్ల విలువైన ప్లాట్లపై కబ్జాకు ప్రయత్నం ● 8 మంది అరెస్టు, 13 మంది పరారీ ● వివరాలు వెల్లడించిన సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 26):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో మరో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. కీసర పిఎస్ పరిధిలో నకిలీ డాక్యుమెంట్ల ముఠా బట్టబయలైంది. ఖాళీగా ఉన్న ప్లాట్లను టార్గెట్ చేసి నకిలీ పత్రాలు తయారు చేసి విక్రయానికి పెట్టిన గ్యాంగ్‌పై పోలీసులు చాకచక్యంగా రంగంలోకి దిగారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ పర్యవేక్షణలో ఎస్‌ఓటీ భువనగిరి బృందం, కీసర పోలీసులు సంయుక్తంగా చేసిన ఆపరేషన్‌లో 8 మంది అరెస్టు కాగా, మరో 13 మంది పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ ఆస్తుల విలువ దాదాపు రూ. 5 కోట్లు అని వెల్లడించారు. ఈ సందర్భంగా కీసర పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని కమిషనర్ తెలిపారు. అరెస్టయిన నిందితులు బీగూడెం అరవింద్ ఏ టిల్లూ (30), సంపంగి సురేష్ ఏ పవన్ (32), ఈగ హరి ప్రసాద్ (38), చెక్కల సోమనాథ్ ఏ సోమయ్య (51), కోట్ల నాగేంద్ర ప్రసాద్ ఏ రఘునాథ్ రెడ్డి ఏ రఘు (45), మిర్ మొహమ్మద్ హుస్సేన్ ఏ రాజ్‌కుమార్ (32), యమ్జాల శేఖర్ (36), వేరమచినేని వనజా (40). పరారీలో ఉన్న వారు: అమరేందర్ (తార్నాక), మానిక్, అహ్మద్, ముస్కు సునీల్‌కుమార్‌తో పాటు మరో 6మంది. అధికారులు తెలిపిన ప్రకారం, నిందితుల వద్ద నుండి ల్యాప్‌టాప్, ప్రింటర్లు, స్కానర్, హార్డ్‌డ్రైవ్, పెన్‌డ్రైవ్‌లు, ఎప్సన్ ఖాళీ కార్డులు, నకిలీ స్టాంపులు, పాలిమర్ మెషిన్, పౌడర్లు, స్టాంప్ ప్యాడ్లు, మొబైల్ ఫోన్లు (7), కత్తెర, కట్టర్, హ్యామర్, నకిలీ డాక్యుమెంట్లు (5 ప్రాపర్టీలకు సంబంధించినవి), కారు (TS08KO5999)ను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 26న రాంపల్లిలో ప్రధాన నిందితులు అరవింద్, సురేష్, హరి ప్రసాద్‌లను ఎస్‌ఓటీ భువనగిరి టీమ్, కీసర పోలీసులు పట్టుకున్నారని ఆయన వివరించారు. వారి ఒప్పుకోలతో



సోమనాథ్, నాగేంద్ర ప్రసాద్, మీర్ మొహమ్మద్ హుస్సేన్, యమ్జాల శేఖర్, వనజా కూడా అదుపులోకి వచ్చారు. ఈ ముఠా పని తంతు గురించి కమిషనర్ వివరిస్తూ,... అరవింద్, సురేష్, హరి ప్రసాద్ రాంపల్లి గ్రామస్తులు. వీరు కంచె లేని ఖాళీ ప్లాట్లను గుర్తించి యజమానులు వృద్ధులు లేదా తరచుగా రాని వారు అని నిర్ధారించేవారు. ముందుగా సర్టిఫైడ్ కాపీలు, ఈసీ లు సేకరించి, లావాదేవీలు లేని వాటిపై నకిలీ డెత్ సర్టిఫికెట్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్, సేల్ డీడ్లు, పవర్ ఆఫ్ అటార్నీలు సృష్టించి విక్రయానికి పెట్టేవారని ఆయన వెల్లడించారు.

ఈ ముఠాపై ఇప్పటికే కేసులు నమోదై ఉన్నాయని, చట్టపరమైన అభిప్రాయం అనంతరం PD యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని సుధీర్ బాబు తెలిపారు. సీపీ పర్యవేక్షణ లో జరిగిన ఈ ఆపరేషన్ లో.. మల్కాజిగిరి డీసీపీ పి.వి. పద్మజా రెడ్డి, ఐపీఎస్, ఎస్వోటీ డీసీపీ ఎ. రమణారెడ్డి, ఏడీసీపీ ఎన్. నరసింహారెడ్డి, ఏసీపీ సి. అంజయ్య ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస్, ఎస్ఐపీ జి. రాఘురాముడు, ఎస్‌ఓటీ భువనగిరి జోన్ టీమ్, కీసర ఇన్స్పెక్టర్ ఎ. ఆంజనేయులు కీలక పాత్ర పోషించారని కమిషనర్ వివరించారు.

**నకిలీ పత్రాలకు మోసపోకుండా..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**

సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ – "ఈ ముఠా సమాజానికి ప్రమాదకరం. వీరిపై పీడీ యాక్ట్ అమలు చేయనున్నాము. నకిలీ పత్రాలకు మోసపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అసలు స్టాంప్ పేపర్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, ప్రభుత్వ ఖజానా, లైసెన్స్ పొందిన వెండర్లు లేదా www.shcile-stamp.com ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి" అని హెచ్చరించారు.

# కోట్‌పల్లి వాగులో గల్లంతైన వ్యక్తి



**గల్లంతయిన వ్యక్తి వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుంటున్న ఎస్ఐ శైలజ**

మొదటిపేజీ తరువాయి...

సంగమేశ్వర్ కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు అందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకోని గురువారం నాడు దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు, గజ ఈతగాళ్ల రెస్క్యూ, పోలీసులు బృందాలు కలిసి కుంటలల్లో, చెరువుల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. పోలీసులు రక్షణగా లైఫ్ జాకెట్ వేసుకోని బోటులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు చెరువులో ముమ్మరంగా చర్యలు చేపట్టారు కానీ గల్లంతైన వ్యక్తి మాత్రం అచూకి లభించలేదని రేపు కుడా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై శైలజ పేర్కొన్నారు.

**= ఘటన స్థలాని పరిశీలించిన ధారూర్ సిఐ, రాఘురాం, ఎస్సై శైలజ**

వాగులో గల్లంతైన వ్యక్తి గురించి స్థానికులను అడిగి తెలుసుకొని ఘటన స్థలాని గురువారం నాడు పరిశీలించారు. జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు వస్తాయని ఎవరు కుడా వాగులు దాటవద్దని ప్రజలందరు జాగ్రత్తగా ఉండలన్నారు. గల్లంతైన వ్యక్తి కోసం చెరువులో ముమ్మరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, అయన వెంట స్థానిక ఎస్సై శైలజ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మూసి వాగు కబ్జా వెనుక ఇరిగేషన్ శాఖ అధికారులు



***మొదటిపేజీ తరువాయి...*** కబ్జా దారుల నుండి ముడుపులు అందడంతోనే వారు మౌనం వహిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి రెవెన్యూ సర్వే నెంః 499 పక్క నుండే వెళ్లే మూసి వాగు కబ్జాకు గురయ్యింది. వికారాబాద్‌ను నుండి మూసి నదికి వెళ్లే ప్రధాన వాగును ఓ వ్యక్తి కబ్జాకు పాల్పడ్డారు. వాగు పక్కన నిర్మాణాలు చేయాలంటే ఖచ్చితంగా ఇరిగేషన్ శాఖ నుండి ఎన్‌ఓసీ తీసుకోవాల్సి ఉంటుంది. అధికారులు వాగు నుండి బఫర్ జోన్ స్థలం వదిలేసి నిర్మాణాలు చేయాల్సి ఉంటుంది. కాని ఇక్కడ మాత్రం బఫర్ జోన్ కూడా లేక్కచేయకుండా ఏకంగా సగం వాగును కబ్జా చేసి గోడ నిర్మించడం గమనార్హం. ఈ కబ్జా వికారాబాద్ జిల్లా కేంద్రంలోనే జరిగిందంటే ఇరిగేషన్ అధికారులు పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గత రెండు నెలల నుండి వాగు కబ్జా పనులు జరుగుతున్నప్పటికి వారు అడ్డుకోకపోవడం గమనార్హం. వాగు కబ్జాపై పలు పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో అప్పుడు ఇరిగేషన్ అధికారులు మోద్దు నిద్ర వీడి కబ్జాపై రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేశామని తెలుపడం గమనార్హం. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు మౌనం వ్యహించడంతో వారిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇరిగేషన్ అధికారులకు ముడుపులు అందడంతో వాగు కబ్జా అయినప్పటికి మౌనంగా ఉన్నరంటూ ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యానికి వాగు కబ్జా అయ్యిందని వారిపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### యూరియా దుర్వినియోగం కాకుండా

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి...

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


## PUBLIC NOTICE

It is hereby informed to the General Public that I, Mohammed Munnawar Saeed, S/o Md. Amjad Hussain, R/o Golconda, Hyderabad, H.No.9-4-131/1/N/113/32/A, Aadhar No.9505 4987 1472, have lost my original Registered Sale Deed bearing Document No.1194 of 2023 dated 08-08-2023, registered at Tahsildar-cum-Joint Sub Registrar, Medchal, on 15-08-2025. The said document was lost on 15-08-2025 while I was proceeding on my motorcycle from Dabeerpur Village to Golconda, Hyderabad, and I noticed it missing when I stopped for a cup of tea beside Medchal Bus Stand, Medchal, between 2:30 P.M. and 3:00 P.M. Despite my best efforts, I am unable to trace the said original Sale Deed and it is deemed to be lost beyond recovery. If in future the above-mentioned Sale Deed is found by any person or persons, they are requested to kindly hand over the same to me. If any person misuses the said Sale Deed, they shall be liable for punishment as per law.

Sd/- Mohammed Munnawar Saeed,
Mobile: 8374815898.

## డాక్యుమెంట్ పోయినది

పరిగి బస్టాండ్‌లో నా యొక్క ఒరిజినల్ ప్లాట్ డాక్యువెంట్ పోయినవి. డాక్యువెంట్ నెం. 1284/2008 మరియు 1285/2008 నంబరు గల డాక్యుమెంట్స్ పోయినవి. ఎవరికైన దొరికనచో ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.

ప్రణీత్‌కుమార్ కొంపల్లి S/o వెంకటేశం కొంపల్లి
R/o. H.No.4-84, గంజ్ రోడ్, పరిగి గ్రా. & మం.,
వికారాబాద్ జిల్లా. సెల్: 99511 92503

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



- ప్రజలకు అందుబాటులో పూర్తిస్థాయి మెడిసిన్
- ప్రభుత్వాసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం
- దోమలు, నీటినిల్వల నివారణకు ప్రత్యేక చర్యలు
- డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాదుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల బారిన పడిన వారిని గుర్తించడానికి వైద్యారోగ్య శాఖ ఆద్వర్యంలో ఇంటింటి సర్వే చేపడుతామన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాల కారణంగా ఈగలు, దోమలు వ్యాప్తి చెందడంతో పాటు నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని ప్రజలంతా జాగ్రత్త చర్యలు చేపట్టేలా పలు శాఖలతో కలసి అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాల్లో అన్ని రోగాలకు పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని, ఇందులో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి నిల్వలు ఎక్కువగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాదులైన టైపాయిడ్, డెంగీ, మలేరియా వంటి వ్యాదుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య శాఖ అందించే సూచ నలు పాటించాలన్నారు. 24 గంటలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గర్బినీ స్త్రీలు, పిల్లలు, వృద్దులు వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. రోగాల బారిన పడిన సందర్భంలో ప్రైవేటు ఆసుపత్రులకు వెల్లకుండా ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స పొందాలన్నారు. దీని ద్వారా మెరుగైన వైద్యం అందడంతో పాటు ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్లేట్‌లెట్స్ తగ్గినంత మాత్రాన డెంగీ జ్వరంగా పరిగణించరాదని ఐజిజి, ఐజిఎం, ఎలిసా పరీక్షలు నిర్వహించిన తరువాతనే డెంగ్యూ కేసుగా నిర్ధారణ చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాదులు విజృంబించిన సమయంలో ఆర్‌ఎంపి వైద్యులు ఇదే అదునుగా సొంత వైద్యం చేయవద్దని హెచ్చరించారు. ఈ సమావే శంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 28): వినాయక నిమజ్జనం ఏర్పాట్లను ఎంపీడీవో శైలజరెడ్డి పరిశీలించారు. గురువారం మండంలోని కొత్వాల్ చెరువు తండా గ్రామ పంచాయితిలో చెరువును సిఐ వెంకటేశ్వర్లతో కలిసి పరిశీలించారు.నిమజ్జన సమయంలో ఏలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి రవీందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పక్కగా అమలు చేయాలి

–మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28) ఃవర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అకస్మీకంగా తనిఖీ చేశారు. మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులు, సమస్యలను కమీషనర్ వెంకటేశంను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... వర్షాలు తీవ్రంగా కురుస్తున్నందున మున్సిపాలిటీ వార్డుల్లో శానిటేషన్ పక్కగా నిర్వహించాలన్నారు. 100మీటర్లకు ఒక పూల మొక్కను పెట్టాలన్నారు. వర్షాకాలంలో వార్డుల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాతావరణంలో మార్పులు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకు పునరంకితం కావాలి

కొల్కులపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ కార్యక్రమంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డి దంపతులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకు పునరంకితం కావాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు కోరారు. వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించి కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఉన్నతికి ప్రధానోపాధ్యాయులుగా బాలనారాయణ ఎంతగానో కృషిచేశారని వారు కొనియాడారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌నారాయణ పదవీ విరమణ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు వాడ్యాల వెంకట్‌రాంరెడ్డి, ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, ప్రధానోపాధ్యాయులు వాస శ్యాంసుందర్, కడ్తాల్ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు జంగయ్య, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు భట్టు నర్సిరెడ్డి తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు బాల్‌నారాయణ దంపతులను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి వీడ్కోలు పలికారు. అంతకుముందు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బాల్‌నారాయణ ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలలో విద్యాభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చూడాలి

- కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి
- అధికారులతో సమీక్ష సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28):ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు.గత కొన్ని రోజులుగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కందుకూరు పీఏసీఎస్‌కు గురువారం 450 బస్తాల యూరియా మండల వ్యవసాయ అధికారుల ద్వారా 700 మంది రైతులకు టోకెన్స్ ఇవ్వడం జరిగింది. 200 మంది రైతులకు పంపిణీ చేయగా మిగతా రైతులు నేడు 500 బస్తాల యూరియా అందుబాటులోకి వస్తుందని ఆర్డీవో తెలిపారు.రైతు భూమి పట్టా పాసుపుస్తం,వన్‌బీ ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుతుందని పేర్కొన్నారు. మండల రైతులకు తగిన సమయంలో తగినంద యూరియా అందుబాటులోఉండే విధంగా ప్రయత్నం చేస్తామని వివరించారు. సమీక్ష సమావేశంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, సీఐ కె.సీతారాం, పీఏసీఎస్ కార్యదర్శి నిమ్మ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీవీరాంజనేయ భక్త సమాజం గణనాథుడికి ప్రత్యేక పూజలు

- విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,తనయుడు కౌశిక్ రెడ్డి పలువురు నేతలు




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 28): బడంగ్ పేట్ లో వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేటలో వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడి పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పటోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రతి వినాయక మండపం నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించడంతోపాటు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఒకవైపు భారీ వర్షాలు కురుస్తునందునైన ఎక్కడైనా విద్యుత్ వైర్లు విద్యుత్ స్తంభాలను తాకకుండా భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భీమిడి స్వప్న జంగారెడ్డి, కర్రె బల్వంత్, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజ్, పుట్టగళ్ల సంతోష్, సామా సుదర్శన్ రెడ్డి, చిత్రం సాయి, బీమా, గట్టు మహిపాల్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, అలాగే మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



▸ **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల్లో నోట్, వర్క్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాలను ఆన్లైన్ లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళుకువలు గుర్తించాలన్నారు. సమాజాన్ని మార్చాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మత్తు పనులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తూ విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని సూచించారు. వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలను ఆన్ లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని ఆయన అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరును తప్పనిసరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవిలు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆఫీసులో ఏర్పాటుచేసిన వినాయకుని పూజలో పాల్గొన్న ఎస్పీ నారాయణరెడ్డి...





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**
వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి గురువారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ...."శ్రీ వినాయకుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ శాంతి, సౌభాగ్యం మరియు ఆరోగ్యంతో సుఖంగా జీవించాలనే మనస్పూర్తి ఆకాంక్షను తెలిపారు. జిల్లా శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండాలని, పోలీస్ శాఖ నిరంతరం ప్రజల సేవకు సిద్ధంగా ఉందని" పేర్కొన్నారు. అలాగే ప్రజలందరూ వినాయక నవరాత్రులను సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పివి మురళీధర్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఏఓ జోతిర్మణి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏటీసీల్లో అత్యధికంగా యువతకు ప్రవేశాలు చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 28):ఏటీసీల్లో అత్యధికంగా యువతకు ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏటీసీలలో కోర్సులు ప్రారంభమవు తున్న క్రమంలో గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఏటీసీలు తెలంగాణ యువత కు అత్యాధునిక నైపుణ్య శిక్షణ సంస్థలు, ఏటిసి అంటే ఏమిటి? అనే గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తాండూర్, వికారాబాద్, మోమిపేట్‌ల లో అత్యధిక నైపు ణ్యతతో కూడిన శిక్షణలో ఇవ్వడం జరుగుతుందని ఇందుకు ఉద్యోగం చేయాల న్న ఆసక్తి, ఆర్థికంగా అత్యంత స్థాయికి చేరుకోవాలని కలలు కంటున్న యువత కు ఏటీసీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

అత్యాధునిక మిషనరీల తో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఆగస్టు 30 వరకు ఏటీసీలో ప్రవేశాలకు అవకాశముందని ఇలాంటి మంచి సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో టి–గెట్ వైస్ చైర్మన్ సరిత, ఐటిఐ ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి ఎస్.ఏ. సుభాన్, ట్రైనింగ్ ఆఫీసర్ సరోష్ తదితరులు ఉన్నారు.

### వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న

# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● **గణనాథులకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బుయ్యని**



వినాయకుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని

**తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** తాండూరు పట్టణంలో బుధవారం నాడు జరిగిన వినాయక చవితి పండుగ వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, తదితరులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా హైదరాబాద్ రోడ్ మార్గంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "మట్టి వినాయకకుడిని"ప్రతిష్టంచి తొలి పూజ నిర్వహించారు. అనంతరం టౌన్‌లోని నెహ్రు గంజ్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి తొలి పూజ చేశారు అలాగే వివిధ చోట్ల ఏర్పాటు చేసిన వినాయకుని పూజ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. వినాయకుని కృపతో ప్రజలందరికి మంచి జరుగాలి,సుఖ శాంతులను అందించాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా కోరుకున్నారు. పలు వినాయకులను సందర్శించి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్,తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి,నేతలు ప్రభాకర్ గౌడ్,మల్లేశం,పలువురు వ్యాపారస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

### పలువురి నేతలతో కలిసి పాల్గొన్న పట్నం



**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్టు 28):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ప్రారంభవేడుకల నేపత్యంలో తాండూరులో బుధవారం నాడు జరిగిన వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు,పార్టీ నేతలు, తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని భద్రప్ప గుడి దగ్గర, సీతారామ్ పేట్,గాంధీ నగర్,శాంతి నగర్,తదితర చోట్ల ఏర్పాటు చేసిన వినాయక వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరికి మంచి జరుగాలి అని చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పట్నంకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలల్లో వివిధ పార్టీలకు చెందిన నేతలు పురుషోత్తం రావు, రాజు గౌడ్,విశ్ నాథం గౌడ్,గడ్డల రవి,హరి గౌడ్,రఘు, శేఖర్, శోభ రాణి, పాల్గొన్నారు.

### ఇస్మాయిల్ ఖాన్ గూడ వినాయకునికి ప్రత్యేక పూజలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) :** పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడ బస్సు స్టాండ్ వద్ద మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటూ చేసిన వినాయక మండలంలోని వినాయకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా గణపయ్యకు పూజలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28) : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాడవాడలో కొలువుదీరిన గణపయ్య ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహకులు ఘనంగా జరుపుతున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల రచ్చబండ, అంబేద్కర్‌నగర్ కాలనీ, రజకనగర్, మల్లికార్జున నగర్, హౌసింగ్ బోర్డు, జర్నలిస్టు కాలనీ, రంగారెడ్డి కాలనీలలోని వినాయక మండపం వద్ద గణపయ్యకు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో వేదపండితుల మంత్రోచ్చరణాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, సోసైటి డైరెక్టర్ నత్తి కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు గుత్తి మల్లేష్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించబడును



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 28): ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఆయ గ్రామ పంచాయితి కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరించబడనని ఎంపీడీవో శైలజారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మండలంలోని 30 గ్రామ పంచాయితీల వార్డుల వారిగా గ్రామ పంచాయితీ ముసాయిదా ఫోటో ఎలక్టోరల్ ,ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలో ఏవైన అభ్యంతరాలు ఉంటే సంబంధిత గ్రామ పంచాయితీ కార్యాలయలంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30 వరకు స్వీకరించబడనని తెలిపారు. ఈ నెల 30 మండల పరిషత్ కార్యాయలంలో ఉదయం 11 గంటలకు వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం జిల్లా పంచాయితీ అధికారి ద్వారా సూచనలు వాదానలు ,అభ్యంతరాలు తొలగింపు చేయబడను. సెప్టెంబరు 2న జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ కేంద్రాల తుది జాబితాను విడుదల చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రవీందర్‌రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా డీ ఈ ఓ గారు మా తుమ్మల పల్లి పాఠశాలపై చిన్న చూపెందుకు ...!

**- స్వయాన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖ మాత్యలు**

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:26): తెలంగాణ రాష్ట్ర ము లో విద్య వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆయన చేస్తున్న కృషిని నీరు కార్చడానికి చూస్తున్న రంగారెడ్డి జిల్లా డీ ఈ ఓ. నే అని గ్రామానికి చెందిన అజమ్ పటేల్ ఓ ప్రకటనలో తెలిపారు. చౌదరి గూడెం మండల పరిధిలోని తుమ్మల పల్లి యుపియాస్ పాఠశాలలో 100. మంది విద్యార్థు లు ఉన్నారు. వీరికి బోధించడానికి ప్రభుత్వ నియమాల ప్రకారం 8. మంది ఉపాధ్యాయులు ఉండాలి. కానీ ఈ పాఠశాలలో మాత్రం ఉన్నది 4. ఉపాధ్యాయులు ఉన్నారు. ఇంకా 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొన్న జరిగిన ఉపాధ్యాయుల భర్తీలో 2 పోస్టులను తుమ్మల పల్లి కి ఆలాట్ మెంట్ చేశామని సంబంధిత డీ ఈ ఓ. తెలిపారని ఆయన తెలిపారు. మంగళవారం నాడు ఉదయం లాల్ పహాడ్ చౌరస్తాలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బి జే పి, బి సి సేన, అన్ని పార్టీల నాయకులు, గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. స్థానిక పోలీస్ లు వచ్చి ఎంత నచ్చజెప్పినా వారు వినకుండా ధర్నా చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మిగ్రామానికి ఉపా ధ్యాయుల ను కేటాయిస్తామని మాకు హామీ ఇవ్వాలని పట్టు బట్టడముతో పోలీస్ లు ఎం. ఈ. ఓ. ను రప్పించారు. ఎం ఈ ఓ. మీ పాఠశాలకు రెండు



రోజులలో ఆ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పడంతో వారు ధర్నా ను విరమించుకున్నారు. మాజీ జ్పటీసీ బంగారు స్వరూప రాములు, అజమ్ పటేల్ లు మీరు ఇచ్చిన హామీని నెరవేర్చ క పోతే మాగ్రమస్తులం అందరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేస్తామని వారు సంబంధిత ఎం ఈ ఓ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు రామచంద్రయ్య, బంగారు అంజయ్య, అబ్దుల్ హర్షద్,, గొల్ల బాలయ్య, వడ్ల బాను, బంగారు సురేశ్, శ్రీధర్, మాల రవి, సకలి శ్రీను, సాకలి అంజయ్య, పిట్ట డానియల్, పిట్ట బాను, రమేశ్, చెరుకు పల్లి రమేశ్, బాను ప్రసాద్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్**



శంషాబాద్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 28) : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఎస్విజీ బిల్డర్స్ మేనేజర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజేం ద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మార్క్ ఎనలేనిదని కొని యాడారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాతే రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోయిందని నేడు తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక రాజధానిలో సింహభాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం వెలిసిందని ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ అన్నారు. అందులో భాగంగానే మణికొండ, కోకాపేట్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గా ఎదగడం తెలంగాణకు గర్వకారణం అని కొనియాడారు. రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు ఎంపిటిసి జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీ ఒక ప్రభంజనంలా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో గెలవబోతుందని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ శంషాబాద్ మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీ తో సహా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని అందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సొంత బలం దానికి ఉపయోగపడుతుందని స్థానిక నాయకులు అందరూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే ఉన్నారని రాచమల్ల సురేష్ అన్నారు.

# జల్‌పల్లి చెరువులో నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28): జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేశామని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి చెరువులో జరిగే గణపతి నిమజ్జనం ఏర్పాట్లను గురువారం మున్సిపల్ మేనేజర్ హర్షద్, డిఈ ఇస్రాత్ ఆయేషా, మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జల్ పల్లి చెరువులో గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం సాఫీగా జరిగేందుకు మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ దీపాలు, రోడ్లు, వాహనాల రాకపోకులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. అయితే ప్రస్తుతం అక్కడ ఒక క్రేన్, మున్సిపల్ సిబ్బంది, వాటర్ జాకెట్లు అందుబాటులో ఉంచామని, వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసి, రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తున్నామని, మరో క్రేన్ అందుబాటులో ఉంచుతామని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నవీన్ గౌడ్, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ మోయిన్, అధికారులు ఎం శ్రీనివాస్, రతన్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్లు బి కుమార్, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కూభ్యతాండలో విజయడైరీ పాలసేకరణ కేంద్రం ప్రారంభం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): మాడ్గుల మండలం కూభ్యతాండలో బుధవారం విజయడైరీ పాలసేకరణ కేంద్రాన్ని విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై పాలసేకరణను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయడైరీ చైర్మన్, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత మాట్లాడుతూ పాడిరైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎనుముల కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అందుగుల, అంతంపేట, కూభ్యతాండ తదితర గ్రామపంచాయతిల పరిధిలోని పాడిరైతుల సౌకర్యార్థం కూభ్యతాండలో విజయడైరీ పాల సేకరణ కేంద్రంను ప్రారంభించడం జరుగుతున్నట్లు తెలిపారు. అనంతరం పాలసేకరణ కేంద్రం నిర్వాహకుడు నేనావత్ విష్ణునాయక్ ఆధ్వర్యంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేనావత్ నరేందర్ నాయక్, బాషనాయక్, తాండవాసులు, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడు

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): తొలిపూజలు అందుకునే ఘననాథుడు వైభవంగా తొలిరోజు పూజలు అందుకున్నాడు. వినాయక చవితి పురస్కరించుకుని మండలంలోని ఊరు వాడ వినాయక ప్రతిమలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో నిర్వహకులు ఘనంగా పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# స్వీట్ కాన్ సాగు పెరిగింది... ధర తగ్గింది

## – మార్కెట్ లేక హైద్రాబాద్‌కు తరలింపు



పెద్దేముల్ మండలంలో ( స్వీట్‌కాన్) మొక్క జోన్న పంట సాగు చేసిన రైతులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అగష్టు 27)ః** పెద్దేముల్ మండలంలో (స్వీట్‌కాన్) మొక్క జోన్న పంట సాగుకు అనువైన నేలలు ఉండటంతో సాగు పెరుగుతుంది ... తక్కువ సమయంలో పంట చేతికి రావడంతో రైతులు స్వీట్‌కాన్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత ఇరువై రోజుల నుండి ధర తగ్గడంతో పెట్టిన పెట్టుబడులు వస్తాయా ... రావా అంటు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏడాది 1800 నుండి రూ.2000వేలు పలుకగా, ఈ ఏడాది మే నెలల్లో రూ.1800 నుండి రూ.2000వేల ధర క్వింటాళ్లుకు పలికింది. ప్రస్తుతం గత వారం రోజుల నుండి రూ.1200 నుండి రూ.1300లకు క్వింటాళ్లు పలుకుతుందని మండలంలోని బుద్దారం, పెద్దేముల్, హన్మాపూర్, ఇందూరు, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్, పెద్దేముల్‌తండా, గిర్మాపూర్, హన్మాపూర్, గోట్లపల్లి, జనగాంతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. పంటకు నేలలు అనుకూలం ఉన్నా... పంట సాగు పెరుగుతున్న మార్కెట్ అందుబాటుల్లో లేక కర్షకులు పంటను విక్రయాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు.స్వీట్‌కాన్ మొక్క జోన్నతో పాటు సాగుచేసిన పశువుల మేతకు కూడ భలే డిమాండ్ పలుకుతుందని రైతులు అంటున్నారు. పశవులు ఉన్న రైతులు రెండు నెలల ముందే డబ్బులు చెల్లించి పశవుల మేతను తరలిస్తున్నారు. మరి కొంత మంది తాండూరు, వికారాబాద్, జహిరాబాద్ పట్టణాలల్లో జరుగు వారాంతపు పశువుల సంతకు తీసుకెళ్లి విక్రయాలు చేయడం జరుగుతుందని చెబుతున్నారు.ప్రస్తుతం పంట చేతికి వచ్చిన పెద్దేముల్, బుద్దారం, గోపాల్‌పూర్, గిర్మాపూర్, హన్మాపూర్ గ్రామాల రైతులు చిన్న చిన్న వ్యానుల ద్వార హైద్రాబాద్‌లోని బోయిన్‌పల్లి మార్కెట్‌కు తరలించి విక్రయాలు చేయవలసి వస్తుందని రైతులు అంటున్నారు.గత రెండు , మూడు ఏళ్ల నుండి మంచి లాభాలు రావడంతో రైతులు స్వీట్‌కాన్ పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. కనీసం పంటను విక్రయించడానికి మార్కెట్ లేక పోయిన కనీసం విత్తనాలు అందుబాటుల్లో లేక వికారాబాద్, జహీరాబాద్ వెళ్లి విక్రయాలు చేస్తున్నమని రైతులు అంటున్నారు.పోలంలో విత్తనాలు వితిన్న నాటి నుండి పంట చేతికి వచ్చే వరకు నాలుగు సార్లు స్ప్రే – మందులు పిచికారి, రెండు సార్లు డీఏపీ, పోటాష్, మూడు సార్లు కలుపుతీయడం జరుగుతుందని రైతులు అంటున్నారు. కొంత మంది పెట్టుబడి పెట్టలేక రైతులు అప్పు సప్పు చేసి పంటను సాగుచేయడం జరుగుతుందని అంటున్నారు. కూలీల ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు పెరగటంతో పాటు ఇతర ఖర్చులు పెరగడంతో ఎకరాకు సుమారు రూ.20 వేల నుండి రూ.25వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు.

**మార్కెట్ లేక ...**

తాండూరు, వికారాబాద్ ప్రాంతాలల్లో మార్కెట్ లేక ఈ ప్రాంత రైతులు హైద్రాబాద్‌లోని బోయిన్‌పల్లి మార్కెట్‌కు తరలిస్తుంటారు. అక్కడ కూడ పంట ఒకే సారి రావడంతో కోన్ని సమయాలల్లో ధర దక్కడం లేదని, పంట తక్కువ సమయంలో అనుకున్న ధర దక్కుతుందని రైతులు అంటున్నారు.స్వీట్ కాన్ పంట 90 రోజుల్లో చేతికి రావడంతో రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. ఆ పంట సాగు అయిన వెంటనే మళ్లీ కూరగాయలు , లేద ఇతర పంటలు సాగుచేస్తున్నారు.

**రూ.2500ల ధర ఉండాలి ...**

రోజు రోజుకు కూలీల ధరలతో పాటు ఎరువుల ధరలు పెరగటంతో (స్వీట్ కాన్) మొక్కజోన్న క్వింటాళ్లు కు కనీసం రూ.2500 ధర పలికితే చేసిన కష్టం పోను లాభం బాగుటుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ప్రతి ఏటా ఈ పంటకు మూడు నెలల పాటు ధర బాగుటుంది. వర్షాకాలంలో భాగ డిమాండ్ పలుకుతుందని వ్యావారస్థులు చెబుతున్నారు.



విక్రయాలకు హైద్రాబాద్‌కు తీసికెళుతున్న మొక్క జోన్న కంకిల్లు

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- మొక్కలు నాటడమే కాదు సంరక్షించే బాధ్యత మనదే
- జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి
- వన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం ఆయన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తో కలిసి జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో "వన మహోత్సవం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం చాలా ముఖ్యం అని తెలిపారు. "చెట్లు మన జీవితానికి ఊపిరి వంటివి అని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యవసరం అన్నారు. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ....., సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ లో కూడా భాగం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. "పోలీస్ సిబ్బంది కేవలం లా అండ్ ఆర్డర్ చూసుకోవడమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాల్లో



పాల్గొనడం గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో, పోలీస్ క్వార్టర్స్ లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని" తెలిపారు.ఈ కార్యక్రమంలో అస్సిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ (డిటిసి ప్రిన్సిపాల్) పివి మురళీధర్ , డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది అంతా కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాండూరు జిల్లా ఆసుపత్రిలో కొలువుదీరిన గణపయ్య..!





**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 28)** తాండూరు జిల్లా ఆసుపత్రిలో వినాయకచవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. మహాగణపతిని ప్రతిష్ఠించిన ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో గడపాలని కోరుకున్నారు.ప్రతి సంవత్సరం ఆసుపత్రిలో గణపతి పండుగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డిసిహెచ్ఎస్ డా. ఆనంద్‌కు మెమో జారీ...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఆనంద్‌కు మెమో జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం వికారాబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పని చేస్తున్న 9 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కలెక్టర్ అనుమతి లేకుండా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా బదిలీ చేయడం జరిగిందని, సిబ్బంది అందుబాటులో లేనందున పరిపాలన పనులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆటంకం ఏర్పడినందున మెమో జారీ చేయడం జరిగిందని, అట్టి మెమోకు ఒక్క రోజులో నివేదిక ఇవ్వాలని తెలిపారు.

## వాడవాడలో కొలువుదీరిన ఘనపయ్య...

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్



**పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ పేర్కొన్నారు.మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో ఆదర్శ మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యను యువజన సంఘం సభ్యులతో కలిసి దర్శించుకుని,ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విఙ్ణేశ్వరుడు ప్రజలందరి విఘ్నాలను తొలగించాలని ఆకాంక్షించారు.మాతృభక్తి, దేశభక్తిని, పెంపొందించుకొనుటకు నాటి నుంచి నేటి వరకు గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,నర్సింలు,శివ, నవీన్ రాజు, శ్రీశైలం ఆదర్శ మిత్ర యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షతులై బిజెపిలో చేరికలు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ప్రహ్లాద్ రావు.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాల యంలో రాంనగర్ గ్రామానికి చెందిన రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు గుడం వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకున్నాడు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... యువత రాజకీయాల్లో రాణిస్తూ స్థానిక సంస్థలలో గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిల్లయ్య, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేశ్, పెరుమల వెంకటేష్, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, బీజేపీ మండల ఉపాధ్యాక్షులు కొండా అంజి, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్, బీజేపీ యువ నాయకులు ప్రశాంత్, నరేష్, బూత్ అధ్యక్షులు నరేష్, సంతోష్, శ్రీను, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనోహరన్నా.. రుద్రారం రోడ్డును బాగుచేయండి అన్నా...

● మడుగులుగా మారిన ఇందూరు ● రుద్రారం రోడ్డు ● ముఖ్య నాయకుల గ్రామాలు ఇదే మార్గంలో ● పట్టించుకోని పాలకులు అధికారులు .., ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు





వర్షం నీరు చేరి మడుగులుగటా మారని నర్సపూర్ రోడ్డు

పెద్దేముల్ మండల రుద్రారం– నర్సపూర్ రోడ్డు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అగస్టు 27)ః

పెద్దేముల్ మండల ఇందూరు – రుద్రారం రోడ్డు పొడై ప్రయాణికులు, ప్రజలు ప్రతి నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గత పాలకులకు పలు మార్లు విన్నవించిన వారి చెవులకు పట్టలేదు. సుమారు ఏడాది నుండి రుద్రారం, నర్సపూర్‌తో పాటు ఇందూరు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రస్తుతం రహదారులు మడుగులుగా మారాయి. రాత్రి సమయంలో ప్రయాణం చేయడం నరకంగా ఉందని పలు గ్రామాల ప్రజలు మండి పడుతున్నారు. రుద్రారం, నర్సపూర్ గ్రామాలతో పాటు ఇందూరు గ్రామంలో ముఖ్య నాయకులు ఉన్నా కనీసం వారికి రోడ్లు కనబడటం లేదని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన హ మీలు ఏటు పోయాయని అంటున్నారు. ప్రతి నిత్యం వారు గ్రామాలకు వస్తే సమస్యలు అర్థం అవుతుందని, పండుగలు, కార్యక్రమాల సమయంలో తప్ప మిగిత సమయంలో నాయకులు గ్రామాలకు రావడం లేదు. గత పదిహేను రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు మడుగులుగా మారి ప్రయాణం నరకంగా మారడంతో స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వెంటనే స్పందించి రుద్రారం రోడ్డును వెంటనే బాగుచేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గత పాలకులు పట్టించుకోక పోయిన మీరు మాకు న్యాయం చేయాలని అంటున్నారు. కనీసం మండల కేంద్రనికి రావాలన్నా ఎంతో ఇబ్బందులు తప్పడం లేదని, గర్భిణీలు ఆసుపత్రులకు తీసుకెళ్లాలన్న నరకంగా ఉందని వెంటనే ఎమ్మెల్యే స్పందించాలని కోరుతున్నారు.పెద్దేముల్ మండల ఇందూరు– రుద్రారం రోడ్డుకు ప్రభుత్వం నిధులు మంజురు చేసిందని నాయకులు చెప్పడం తప్ప ఇంతకు అధికారుల నిర్లక్ష్యమా ? లేక కాంట్రాక్టర్ నిర్వక్షమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటి కైన రుద్రారం, నర్సపూర్ గ్రామాల నాయకులు పట్టించుకోని వెంటనే రోడ్డు సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్‌ను బద్‌నాం చేస్తే సహించేది లేదు

● సీనియర్ నాయకుడు యెన్నం శ్రీధర్‌రెడ్డి



కేశంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి, తదితరులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28):** కేశంపేట మండల కేంద్రంలో నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరినట్లు అసత్య ప్రచారాలు చేసి పార్టీని బద్‌నాం చేస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెన్నం శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి సంభంధం లేని ఓ వ్యక్తి తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి, తనతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మందితో కలిసి బీజేపీలో చేరినట్లు కథనాలు అల్లి విషప్రచారం చేయడంపై ఆయన మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తి తాను కాంగ్రెస్ పార్టీ నాయకుడనని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్దే లక్ష్యంగా పాలన సాగుతుందని, కొందరు అభివృద్ధిని చూసి ఓర్వలేక పని గట్టుకుని పార్టీపై విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇక మీదట కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, పర్వతాలు, విజయరెడ్డి, నాగేష్, హరీష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకర్, సత్తయ్య, గణేష్‌లు పాల్గొన్నారు.

## వర్షాలతో మణికొండ రోడ్లన్ని అతాలా కుతలం...



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 28)ః** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు మణికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలు అతాలా కుతలం అవుతున్నాయని మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. మున్సిపల్‌లోని పలు సమస్యలపై సీతారాం దూళిపాల నాయకులతో కలిసి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటి భాగ్యలక్ష్మి కాలనీ రోడ్డు చాలా చోట్ల గుంతలు మయంగా మారిందని, అనేక రోడ్లపై నీరు చేరడంతో స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. లాంకో హిల్స్ 132 కె.వి. సబ్ స్టేషన్ దగ్గర నుంచి లక్ష్మి నగర్‌లో నూతనంగా నిర్మించిన రోడ్డు మొత్తం అద్వానంగా తయారైందని మున్సిపల్ అధికారులు త్వరితగతిన పునరుద్దరణ పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, యాలల కిరణ్, షేక్‌ఆరిఫ్ మహమ్మద్, సుమన్, ప్రవీణ్, బాబురావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఏర్పాటైన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌తో

# యువతకు మంచి భవిష్యత్తు

● యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ :( ఆగస్టు28) తాండూరు పట్టణంలో కొత్తగా ఏర్పాటైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ తో యువత కు మంచి భవిష్యత్తు ఉన్నదని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి క్ జైన్ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు అని, తాండూరు ప్రాంతం యువత మరింత ముందుకు రావాలి అని పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కోర్సులు ప్రారంభమవుతాయని ఇందులో ఇండ స్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ (సంవత్సరం కోర్సు), మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రొసెస్ కంట్రోల్, ఆటోమేషన్ (సంవత్సరం కోర్సు), ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్(సంవత్సరం కోర్సు), ఉన్నాయని అదేవిధంగా బీడీవీవీ–పర్చువల్ ఎనాలసిస్, డిజైనర్ (రెండేళ్ల కోర్సు), సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్ (రెండేళ్లకోర్సు), మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ (రెండేళ్లకోర్సు) లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఎస్ఎసీసీ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, కుల ధ్రువీకరణ పత్రం, ఇతర వివరాలను జతపర్చి ఈనెల 30వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# మందు బాబులకు మత్తు వదిలించిన తాండూరు కోర్టు న్యాయస్థానం...

● మద్యం సేవించిన ఒక్కరికి జైలు, జరిమానా, మరో 42మందికి జరిమానాలు ● శిక్షలు వేసిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ హర్ష చౌదరి ● కేసు సంగతులు చెప్పిన తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్



**తాండూరు,మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన డ్రాంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారికి తాండూరు కోర్టు న్యాయస్థానం గురువారం నాడు పలువురికి జైలు శిక్షతో పాటు జరిమానాలు, మరికొందరికి పెద్ద మొత్తంలో జరిమానాలు విధించింది. ఇందుకు సంబంధించిన వివరాలను తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ ఎచ్ ఓ) జీ. సంతోష్ కుమార్ వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని పట్టుకొని కోర్టులో ప్రవేశపెట్టగా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మరియు తాండూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా వ్యవహారిస్తున్న శ్రీ హర్ష చౌదరి పలువురికి శిక్షలు, జరిమానాలు విధించారు. ఇందులో తాండూరు టౌన్‌కు చెందిన చీలుకల రవికుమార్‌కు రెండు రోజులు జైలు శిక్షతో పాటు మూడు వేల ఐదు వందల రూపాయల జరిమానా వేశారు. అలాగే మరో నలభై రెండు మందికి ఎనభై మూడు వేల ఐదు వందల రూపాయలు జరిమానాలు విధించారు అని సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. గత వారం రోజుల క్రితం కూడా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి ఇదే కోర్టు మందు బాబులకు బిగ్ షాక్ ఇచ్చింది వారం తిరగక ముందే మళ్ళీ పెద్ద సంఖ్యలో పట్టుబడ్డారు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం అని సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి రాజేశ్



చెరువు పరిసరాలను పరిశీలిస్తున్న డిసిపి తదితరులు

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28):** వినాయక చవితి నవరాత్రుల నేపథ్యంలో షాద్‌నగర్ పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించే చెరువులను శంషాబాద్ డిసిపి రాజేశ్ సందర్శించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బొబ్బిలి చెరువు, దూసకల్, బుచ్చిగూడ చెరువులను పోలీసు శాఖ ఆద్వర్యంలో డిసిపి రాజేశ్, ఏసిపి లక్ష్మినారాయణ, పట్టణ సిఐ విజయ్‌కుమార్ పలు శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షి ంచారు. వినాయక మండపాలను ఆయా ప్రాంతాల వారిగా విబజించి నిమజ్జనానికి చెరువుల రూట్‌మ్యాప్ ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణ సిఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునితా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతను తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం...

- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
- యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతులను పరామర్శించిన ఆనంద్
- యూరియా కొరత తీర్చాలని ఆర్డీవోకు వినతిపత్రం



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** రైతులకు ఎరువుల కొరతను తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తామని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయం దగ్గర ఉదయం 06:00 గంటల నుండి వానలో తడుస్తూ బారులు తీరిన రైతులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని కోరుతూ వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లైన్లో వేచి ఉన్న రైతులతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న ఇబ్బందులు కనుక్కున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి గాను రైతులతో పాటు క్యూ లైన్ లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలా ఎరువుల కోసం సరఫరా కేంద్రాల ముందు బారులు తీరాల్సి వస్తుందని అనుకోలేదని, కెసిఆర్ ముందే చెప్పిన గ్రహించలేకపోయామని రైతులు ఆయనతో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి రైతులకు పండుగలు లేవు పైగా కుటుంబాన్ని, పొలం పనులను వదిలేసి ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం వరకు యూరియా కోసం లైన్లో వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తిండి తిప్పలు మాని ఎంతో ఇబ్బంది పడుతూ లైన్లో వేచి ఉన్న సరే ఎరువులు దొరుకుతాయని నమ్మకం లేదని ఆరోపించారు.

రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ కేంద్రం నుండి అందాల్సిన వాటా అందకపోవడం వల్లే యూరియా కొరత వస్తుందని చెప్తున్నారు, మరోవైపు ముఖ్యమంత్రి రాష్ట్రంలో అసలు యూరియా కొరతే లేదని చెప్తున్నారు అని ఆయన తెలిపారు. ఎవరిది నిజం..? ఎవరిది అబద్ధం..? అని ప్రశ్నించారు.

కెసిఆర్ పాలనలో గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా ఈ పరిస్థితి చూసామా..?అని ఆయన అన్నారు.ఇది కృత్రిమ ఎరువుల కొరత అని కాంగ్రెస్ పార్టీ నాయకులె చెప్తున్నారని, ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నది ఎవరు..? వారిని గుర్తించారా..? లేక ఇప్పటికి గుర్తించలేకపోయారా..? ఒకవేళ గుర్తిస్తే ఎందుకని వారికి చట్టపరంగా శిక్ష విధించడం లేదు..? అని అన్నారు.తప్పు ఎక్కడ జరుగుతుంది..? సీఎం జిల్లా, గౌరవ స్పీకర్ నియోజకవర్గం మరియు వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరిస్థితి ఈ విధంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు.

సీఎం, స్పీకర్ దీనిపై సమీక్ష నిర్వహించి, రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులను అందేలా చూడాలన్నారు. అయ్యా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ సమావేశం నిర్వహించిన లేదా మీడియా సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ మరియు కేటీఆర్‌ల మీద మీ విమర్శలు మాని, రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించడం పైన దృష్టి పెట్టండి అని సూచించారు. పట్టా పాస్ బుక్కులు లేని రైతులకు యూరియా అందించడం కుదరదని చెప్తున్న మీరే.. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయకుండా వదిలేశారన్నారు.రైతుల పాస్ బుక్కులు బ్యాంకులలో ఉండిపోయాయని మరిచారా.. ఇప్పుడు వాటిని తీసుకురమ్మంటే ఎక్కడ నుండి తీసుకొస్తారు..?

అని ఆయన ప్రశ్నించారు.రైతుబంధు ఊసే లేదు, రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు, సబ్సిడీ పైన అందిస్తామన్న యంత్రాల జాడ లేదన్నారు.రైతులకు ఉచితంగా ఎరువులు అందిస్తామన్నారు. ఉచితంగా అందించడం ఎలాగూ చేత కాలేదు కనీసం డబ్బులు ఇస్తామన్నా సరే ఇచ్చే దిక్కు లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం వెళ్తే లాఠీ చార్జి చేయడం అమానుషం అన్నారు.జనహిత అని పేరు పెట్టుకుని రాత్రుల్లో పాదయాత్రలు చేయడం కాదు - మీకు చేతనైతే ఇలాంటి ప్రదేశాల్లోకి వచ్చి రైతుల సమస్యలు అడిగి చూడండి అని పేర్కొన్నారు. సకాలంలో ఎరువులు అందించకుండా ఆలస్యంగా అందిస్తే దానివల్ల ఏం ఉపయోగం ఉండదు, రైతులు సర్వం నష్టపోతారు అని తెలిపారు.యూరియా కొరత ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, అవసరమైతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రధాన ప్రతిపక్షంగా హెచ్చరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, ప్రభాకర్ రెడ్డి, అశోక్, సుభాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సూర్య యూత్ వినాయక మండపంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) : అన్నోజిగూడ సూర్య ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రజలలో దైవ భక్తి పెంపొందించడంతో పాటు సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సూర్య యూత్ ఆసోసియేషన్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిధులు వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సూర్య యూత్ 29 సంవత్సరాలుగా అన్ని రంగాలో చేస్తు సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు బెజ్జింకి హరిప్రసాద్ రావు, మెట్టు బాల్ రెడ్డి, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, యంజాల భాస్కర్ గౌడ్, అబ్బవతిని నర్సింహా, బొక్క ప్రభాకర్ రెడ్డి, పొలగోని రాజేష్ గౌడ్, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, మోటువల్లి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, అక్రమ్ అలీ, సామల సందీప్ రెడ్డి, సూర్య యూత్ కార్యదర్శి యంజాల శివ, సభ్యులు అల్వాల సంతోష్ గౌడ్, బాత్కుల శ్రీకాంత్ గౌడ్, మట్ట రమేష్, ఉసికే రాఘవేందర్ రెడ్డి, లోకేష్, చిరంజీవి, భవాని శంకర్, యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిపై ఆందోళన వద్దు...

- డాక్టర్ అమూల్య ప్రియదర్శిని



**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(ఆగస్టు 28):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. క్షయవ్యాధికీ గ్రామ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారిణి డాక్టర్ అమూల్య ప్రియ దర్శిని తెలిపారు.దౌల్తాబాద్ ప్రాథమిక వైద్యాదికారి అమూల్య ఆద్వర్యంలో టీబీ ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా వైద్య శిభిరం నిర్వహించరు. ఈ క్యాంప్‌లో 205 మందిని పరీక్షించగా 14 మంది క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నాయని నిర్ధారణ అయింది తెలిపారు. క్షయా లక్షణాలు ఉన్న వారికి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపి ఎక్స్-రే పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమూల్య ప్రియదర్శినితో డాక్టర్ సంతోష్, రఫీ సూపర్ వైజర్, ఎమ్ఎల్ హెచ్ పి, రాహత్ ఎస్‌టిఎస్, శ్రీధర్ ఎల్‌టి, ఏఎన్ఎమ్‌లు అనిత, అనురాధ, ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే.

**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారంలో బద్దుల శ్రీనివాస్ మరణించడంతో బాధిత కుటుంబాని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. చిన్న వయసులో మరణించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిని మొగులయ్య, వెంకటయ్య, వెంకట్రాములు, రాములు, చేన్నయ్య తదితరులు ఉన్నారు.

# బ్రహ్మాణ దంపతులకు పాద పూజ చేసుకోవడం ఆనందంగా ఉంది

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) : వేద పురాణాలు అందించినటు వంటి ఋషులు బ్రహ్మణ దంపతులకు పాదపూజ చేసుకునే అవకాశం దొరకడం ఆనందంగా ఉందని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు.

పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ గాయత్రి మాత ఆలయంలో గురువారం ఋషి పంచమి పర్వదినం సందర్భంగా సప్త ఋషులుగా భావించి దంపత స్వరూపంలో దేవాలయానికి వచ్చిన బ్రహ్మణ దంపతులకు బోయపల్లి కొండల్ రెడ్డి శైలజ దంపతులు నూతన వస్త్రాలు అందించి పాద పూజ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఋషి పంచమి సందర్భంగా ఋషులను పూజించడం వలన వారి అనుగ్రహం మనపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ పంతులు, కౌశిక్

# వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

## – భక్తి శ్రద్ధలతో వినాయక చవితి











కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు28): వినాయక చవితి పండుగను బుధవారం కొందుర్గు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వాడవాడలా గణనాథుడు మండపాల్లో కొలువుదీరాడు. బుధవారం ఉదయం నుంచే వినాయక మండపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. గణేష్ ఆగమన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ వినాయక మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలల్లో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ పాల్గొన్నారు. అలాగే షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య, కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్‌లు మండల పరిధిలోని తంగళ్లపల్లిలోని వినాయక మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలోని వినాయక మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ బి మంజుల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు. మండల పరిధిలోని లాలాపేట్ గ్రామంలోని వినాయక మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి రాంరెడ్డి పాల్గొన్నారు. రాత్రి వేళల్లో వినాయక మండపాల్లో భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాజేందర్ గౌడ్, బుచ్చయ్య గౌడ్, కె కృష్ణయ్య, జి అనిల్ గౌడ్, జి సుభాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, జి సుదర్శన్ గౌడ్, పి రాజు గౌడ్, అమృతయ్య గౌడ్, భరత్ గౌడ్, పూజారి భరత్, ప్రభాకర్, వాసూరి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలను తగ్గించాలి

★2000 సం.పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) బషీర్ బాగ్ లో పెంచినవిద్యుత్ చార్జీల ను తగ్గించాలని ఆగస్టు 28.2000 సం నిరసన కార్యక్రమంలో వీర మరణం పొందిన విష్ణువర్ధన్ రెడ్డి. రామకృష్ణ. బాలస్వామి లకు మణికొండ మున్సిపాలిటీలో సంతాపం తెలిపి నివాళులర్పించిన సిపిఐ నాయకులు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల సిపిఐ కార్యదర్శి ఎస్. మల్లేష్ , కార్యవర్గ సభ్యులుఎం.శంకరయ్య ,ఎంబాబురావు ,డి



.శ్రీనివాస్,రాములు గౌడ్ ,నాయక్ ,శీను,శంకర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత కోసం ఇస్తే అమ్ముకున్నాడు



- ఆశ్రమ భూమి స్వామీజీ భార్య పేరుపై బదలాయింపు
- మళయాల స్వామి ఆశ్రమ స్వామిజీపై విచారణ చేయాలి
- దేవునిపల్లి మాజీ సర్పంచ్ డిమాండ్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): షాద్‌నగర్ మళయాల స్వామి ఆశ్రమ స్వామీజి దయానంద్ అలియాస్ రాంరెడ్డి అవినీతి అక్రమాలపై అధికారులు పూర్తి స్థాయి విచారణ జరపాలని ఫరూఖ్‌నగర్ మండలంలోని దేవుని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి గౌడ్ డిమాండ్ చేశారు. దేవునిపల్లి గ్రామంలో ఓ భూ వ్యవహారంపై రేగిన అలజడి పట్ల ఆయన స్పందించారు. ఈ మేకు గురువారం రవి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ మళయాల స్వామి ఆశ్రమ నిర్వాహకుడు దయానంద్ స్వామి చేసిన వాఖ్యలను ఆయన ఖండించాడు. గ్రామంలో సర్వే నెండరు 987, 988 లలో దేవునిపల్లి గ్రామానికి చెందిన రాణి సరళాదేవి ఆద్యాత్మిక యోజనతో గ్రామంలో నిరంతరం బజనా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో మళయాల స్వామి ఆశ్రమానికి 5-08 గుంటల భూమిని దానంగా ఇచ్చారన్నారు. ఆ తరువాత సదరు ఆశ్రమ భూమిని పట్టా చేసుకున్న స్వామి దయానంద్ అలియాస్ రాంరెడ్డి అందులో నుండి కొంత భూమిని విక్రయించారన్నారు. విక్రయించిన భూమి పోగా మిగిలిన రెండెకరాల భూమిని దయానంద్ స్వామి భార్య రాధాబాయిరాంరెడ్డి పేరిట ఎలా మార్పిడి జరిగిందో భక్తులకు, నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆద్యాత్మికత కోసం అందించిన భూమిని ఎలా విక్రయించి, మిగతా భూమిని తన భార్య పేరుపై మార్పిడి చేశారో తెలిపితే ప్రజలకు స్వామీజి నిజస్వరూపం తెలిసిపోతుందన్నారు. ఆద్మాత్మికతను ఆసరాగా తీసుకుని భక్తుల మనోబావాలతో ఆటలాడుతున్న స్వామీజిపై షాద్‌నగర్ ప్రాంతంలో ఎన్నో ఆరోపణలు, విమర్శలున్నాయన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పల్లబట్ల వంశానికి చెందిన వారు స్వామీజి వ్యవహార శైలి పట్ల అనేక ఆరోపణలు చే సి స్వామీజి అక్రమాలపై నిలదీసిన సందరర్భాలను గుర్తుచేశారు. దేవునిపల్లి గ్రామంలో 1038 సర్వే నెంబరులో గైరాన్ భూమి ఉందని ఈ భూమితో మళయాల స్వామి ఆశ్రమానికి ఏమి సంబందమని ప్రశ్నించారు. అయినా స్వామీజి చెబుతున్న భూమిలో కబ్జా ఎవరున్నారని, ఈ భూమికి స్వామిజీకి సంబందమేమిటని గ్రామస్థులు సహితం ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. స్వాములు అంటే సన్నాసులుగా ఉంటారని ఈ స్వామి తన భార్య పేరిట భూమి పట్టా చేయడం ఏంటని ప్రశ్నించారు. న్యాయ పోరాటం చేయడానికి గ్రామం మొత్తం సిద్దంగా ఉందని, ఆద్మాత్మికత కోసం అందించిన భూమి అన్యాక్రాంతమయితే చూస్తు ఊరుకోబోమన్నారు. అధికారులు దయానంద స్వామి చేసిన ఆకృత్యాలపై పూర్తి విచారణ జరిపి అన్యాక్రాంతమైన భూములను కాపాడటంతో పాటు మళస్వామి ఆశ్రమాన్ని కాపాడాలని కోరారు.

# బాలాపూర్ గణనాథునికి 51 అడుగుల కండువా, యజ్ఞోపవీతం అందజేసిన మన్న రవి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28): గణనాధునికి ఇష్టమైనది లడ్డు. అలాంటి లడ్డుకి ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణనాధునికి తన సొంత ఖర్చులతో 51 అడుగుల కండువా, జంధ్యం (యజ్ఞోపవీతం) అందజేసి తన భక్తిని చాటుకున్నాడు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బుధవారం చిగురింత దయాసాగర్ రెడ్డితో కలిసి, రవికుమార్ బాలాపూర్ గణేశున్ని దర్శించుకుని, బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులు కళ్లెం నిరంజన్ రెడ్డికి 51 అడుగుల కండువా, జంధ్యం అందజేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేశారు. అనంతరం మన్న రవి మాట్లాడుతూ. గత నాలుగుసంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో బాలాపూర్ గణనాధునికి కండువా, పంచే, జంధ్యం సమర్పిస్తున్నానని తెలిపారు. విఘ్నాలు తొలగించి, శుభాలు కలిగించాలని బాలాపూర్ గణనాధునికి స్వయంగా తన సొంత ఖర్చులతో కండువా, జంధ్యం సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామివారిని కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంకం జగన్, కంది బిక్షపతి, పున్న వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండల పంచాయతీ వార్డుల డ్రాఫ్ట్‌ల విడుదల



శంషాబాద్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 28) 5 : శంషాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల పోలింగ్ స్టేషన్ల వివరాలకు సంబంధించిన డ్రాఫ్ట్ కాపీలను ఆవిష్కరించి అందుబాటులో వుంచారు. ఈ డ్రాఫ్ట్ పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ లోపు సంబంధిత అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో తెలియజేయ పరచి సరిచూసుకోవాలని శంషాబాద్ మండలం ఎంపీడీవో తెలిపారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28): జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన సామాజిక సంఘుగకర్త ఘనాటే రాజు, వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డిని కలిసి, శాలువా కప్పి, వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ముప్పా ఇంసిగ్నియాలో గణనాథుడికి ఘనంగా పూజలు.

# పాత పెంక్షన్ విధానంనే ప్రభుత్వం అమలు చేయాలి

● ఇందిరా పార్కు వద్ద పిఆర్టియుఎస్ మహాధర్నాకు విజయవంతం చేసుకుందాం

● కీసరలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన పిఆర్టియు నేతలు

**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 28):** రాష్ట్ర ప్రభుత్వం పాత పెంక్షన్ విదానంను అమలు చేయాలని పిఆర్టియుఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ ఒకటో తేదీన పిఆర్టియుటిఎస్ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా పిఆర్టియు టీఎస్ పక్షాన పిలుపునిచ్చారు. గురువారం కీసర మండల కేంద్రంలో ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అమరవీరుల స్ఫూర్తితో సిపిఎస్ అనే మహమ్మారిని అంతం చేయించడానికి జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయ మిత్రులందరికీ సిపిఎస్ మరియు ఓపిఎస్ అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో నల్ల దుస్తులతో పాల్గొనాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఇచ్చిన పిలుపు అందుకొని పెద్ద సంఖ్యలో ఇందిరాపార్కులో ధర్నా విజయవంతం చేసేందుకు తరలిరావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు తమ మేనిఫెస్టోలో సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఆ దిశగా అడుగులు పడకపోవడం దారుణమన్నారు. సిపిఎస్ ఉద్యోగుల జీవితాలు ఈ కొత్త పెన్షన్ విధానం వల్ల చిత్రమవుతున్నాయని వారి జీవితాలు బాగుపడాలంటే పాత పెన్షన్ విధానం ఒక్కటే మార్గమని అందుకోసం రాష్ట్రంలో ఉన్న వేలాది ఉపాధ్యాయులు ధర్నా చౌక్ ను విజయవంతం చేయడానికి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయులందరు తరలిరావాలన్నారు. ఇందుకు మేడ్చల్ జిల్లా కేంద్రాలలో ఉన్నటువంటి అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సమాయత్తం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు స్థానిక జడ్పీహెచ్ఎస్ కీసర హెడ్మాస్టర్ రామ్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, గురు రావు, బిక్షపతి, రాజేష్, జిల్లా బాధ్యులు పాండురంగ విట్టల్, జనార్దన్, వెంకటరెడ్డి, మహిళా బాధ్యులు జ్యోత్స్న, సుశీలత, మండల బాధ్యులు సుధాకర్, ముత్యంస్వామి, అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, రవిచంద్రశేఖర్, రామచంద్రయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలం...

● రైతులకు తప్పని"యూరియా" తిప్పలు.. ● అధికారులు నీట మునిగిన పంట నష్టాన్ని అంచనా వేయాలి.. ● రైతులకు పంట నష్టపరిహారాన్ని ఇవ్వాలి

● బిఆర్ఎస్ నాయకులు శివకుమార్

పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28): ఎరువుల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ కండ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.యూరియా లేక అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.వ్యవసాయ అధికారులు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించి నీట మునిగిన పంట నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పాలనలో ఎరువుల విషయంలో ఎక్కడ ఇబ్బందులు రాలేవని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజా సమస్యలను గాలికి గాలికి వదిలేసారని మండిపడ్డారు.యూరియా కోసం రైతులు ఫర్టిలైజర్ దుకాణాల వద్ద బారులు తీరిన నాయకులకు, అధికారులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా సమస్యను పరిష్కరించి రైతులకు అందుబాటులో యూరియాను ఉంచాలని కోరారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న,వరి, తదితర పంటలు నీట మునిగాయని తెలిపారు.భారీ వర్షాల కారణంగా అన్నదాత తీవ్ర కష్టాల్లో ఉన్నాడని అన్నదాతను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వ్యవసాయ అధికారులు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరారు.



# జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్‌లో ఘనంగా...

## ... మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని గురువారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఉద్యోగుల కోసం విభిన్న క్రీడా పోటీలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆధ్వర్యంలో జిల్లా యూత్ అడ్వాన్స్మెంట్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీల్లో వాలీబాల్, రన్నింగ్, చెస్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, మ్యూజికల్ చైర్, క్యారమ్ బోర్డు వంటి క్రీడలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ – "క్రీడలు శారీరక–మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి. ఉద్యోగ జీవితంలో కూడా క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరు" అని పేర్కొన్నారు.అనంతరం గెలుపొందిన వారికి అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, స్పోర్ట్స్ అధికారి జి.వి. గోపాల్ రావు, ఏఓ ఎల్. రామ్మోహన్ రావుతో పాటు కలెక్టరేట్ ప్రాంగణంలోని ఉద్యోగులు పాల్గొన్నారు.



## వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

● గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో గణనాథుల కొలువు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండపాల్లో విభిన్న రూపాల్లో కొలువుదీరిన గణనాథుని ఆశీస్సులు పొందేందుకు భక్తులు పోటెత్తారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను లెక్క చేయకుండా యువకులు, భక్తులు ఉత్సాహంగా మండపాల ఏర్పాట్లు చేశారు. భక్తిశ్రద్ధలతో విభిన్నమైన వినాయక ప్రతిమలను ప్రతిష్టించి, స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతీ మండపం వద్ద గణనాథుని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి, "విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి" అని ప్రార్థనలు చేశారు.



# మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదం

● కారు పల్టీ, ముగ్గురికి గాయాలు ● అత్వెల్లి పరిధిలో ఘటన



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి గ్రామ సమీపంలో ని రేకుల బావి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాసంబాయి తండాకు చెందిన రమేష్ అత్యంత వేగంగా కారు నడపడం వల్ల కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టింది.
ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం టీజీ 08 ఆర్ 9476 నెంబర్ గల కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ఘటన జరిగింది.గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం వెంటనే సీఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రభుత్వ లీగల్ కార్యదర్శిగా బి. పాపి రెడ్డి

## ... సంతోషం వ్యక్తం చేసిన డబిల్‌పూర్ గ్రామస్తులు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** మహబూబ్‌నగర్ జిల్లా సెషన్స్ ప్రిన్సిపల్ జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బి. పాపి రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వానికి లీగల్ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఒక సంవత్సరం పాటు డిప్యూటేషన్‌పై ఈ హోదాలో కొనసాగనున్నారు.మండలంలోని డబిల్‌పూర్ గ్రామానికి చెందిన బి. పాపి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ లీగల్ కార్యదర్శిగా నియమితులవడం గర్వకారణమని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వీర్లపల్లి రాజమల్లారెడ్డి, వీర్లపల్లి భాగ్యరెడ్డిలతో పాటు గ్రామ–మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# విఘ్నాలు తొలగించు విఘ్నేశా

★జల్‌పల్లిలో మొదటిరోజు పూజలు అందుకున్న గణనాథుడు



శ్రీరామ కాలనీ బస్ స్టాప్ వద్ద బజరంగబలి యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ఉమేష్, రితేష్, విశ్వనాధ్, శ్రీనివాస్, రాజేందర్, ఓంకార్, మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు.



శ్రీరామ కాలనీ 20వ వార్డులో శ్రీ రామ్ దత్త కల్చరల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు.



జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో శ్రీ సాయి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు.



తిరుమల గణేష్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి పూజలు నిర్వహించిన షేర్ సింగ్ యోగి. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు.



శ్రీరామ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రతిష్ఠించిన గణనాథునికి 21 అడుగుల కండువా, యజ్ఞోపవీతం అందజేసిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,జర్పాటి ఆంజనేయులు, ఆవారి రమేష్, కటకం శ్రీహరి, నారాయణ, గుర్రం శ్రీనివాస్, వెంకటేష్, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి భీమనపల్లి వెంకటేష్, బిక్షపతి, అంకం జగన్ తదితరులు ఉన్నారు.

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) పార్వతీపుత్రుడు వినాయకుని అనుగ్రహం పొందేందుకు భారతదేశంలో ప్రతి ఏటా భాద్రపద శుద్ధ చవితి నాడు వినాయక చవితి పండుగను ప్రజలందరూ జరుపుకుంటారు. విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలతో పాటు, జయం కలగాలని భక్తిశ్రద్ధలతో గణనాధునికి భక్తులు పూజలు నిర్వహిస్తారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మొదటి రోజు బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీలో పలు మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసిన కమిటీ సభ్యులు, గణనాధులను ప్రతిష్టించి భక్తితో పూజలు నిర్వహించారు. కాలనీలోని మండపాలలో నెలకొన్న గణనాధులకు స్థానిక భక్తులతోపాటు ప్రజాప్రతినిధులు పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీరామ కాలనీలో ఎ గల్లీ చూసిన గణపతి మండపాలతో కలకలలాడయి. మండపాల్లో వివిధ ఆకృతిలో ఉన్న గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. ప్రతి మండపంలోనూ గణనాథునికి మొదటి పూజ చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మండపాల వద్ద నిర్వాహకులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిఈఈ టీ యాప్ పై అవగాహన కార్యక్రమం

▶▶ డీటీ ఉద్యోగానికి సరియైన రూటు .. ▶▶ బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 28):బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్,కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులు డీ ఈ ఈ టీ ( డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చలసాని ప్రసాద్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రైవేటు సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ డీట్ తెలంగాణ యాప్ ప్రవేశపెట్ట బడిందని అన్నారు. దీని ద్వారా విద్యార్థులు ఏఐ( ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ ) ఆధారిత యాప్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ యాప్ 167 కార్పొరేట్ సంస్థలు నిరుద్యోగులకు డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. బడంగ్ పేట్ విద్యార్థులు ఈ యాప్ ద్వారా నమోదు చేసుకుని కాలేజీలో ప్లేస్మెంట్ సెల్ ఏర్పాటు చేశామని అన్నారు. డాక్టర్ జ్యోతి కెరియర్ గైడెన్స్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ... డీట్ యాప్ నిరుద్యోగులకు విద్యార్థులకు ఆన్లైన్ పార్ట్ టైం ఫుల్ టైం వర్క్ ఫ్రం హోం వంటి జాబులతో పాటు ఇంటర్ షిప్ ఛాన్స్ ఈ యాప్ కనిపిస్తుందని అన్నారు. డాక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థులు ఆన్లైన్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ విద్యార్థులందరూ ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. దీనికి మిగతా అధ్యాపకులు విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

★గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పనులు ....నేటి ప్రభుత్వం పూర్తి.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 28): 26వ డివిజన్ శ్రీహిల్స్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ శ్రీహిల్స్ కాలనీలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కాలేదని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అభివృద్ధి ముందు దశగా పెడుతూ ఉందని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని, దీనికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిష్టన్నగారి లక్ష్మారెడ్డి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ సరస్వతి ఏ ఈ, డి ఈ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు, కోశాధికారి వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28)ః చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మద్దెల చింటు తండ్రి మద్దెల రామచంద్రయ్య దశదిన కర్మకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మనోధైర్యంతో ఉండాలని చింటును, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు మంగలి యాదగిరి, బోజిరెడ్డి, విజయ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు అబ్దుల్ గని, గౌండ్ల యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే గారు జెర దేకో-...?

మా తుమ్మల పల్లి పాఠశాల కు 4 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి



జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామ పాఠశాలలో 8. ఉపాధ్యాయ పోస్టుల కు గాను 4 రు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఈ రోజు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లా పల్లి శంకర్ చౌదరి గూడెం మండల పరిధిలోని లక్ష్మి దేవి పల్లి ప్రాజక్ట్ సంబంధిత ఇంజనీర్లు వస్తున్నారని లాల్ పహాడ్ చౌరస్తా వద్ద తుమ్మల పల్లి గ్రామస్థలతో అజమ్ పటేల్ కలిశారు. మా పాఠశాలలో 100. విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. మా పాఠశాలలో 8. మంది ఉపాధ్యాయుల కు గాను 4. రు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు అని వారు ఒక వినతపత్రం అందజేశారు. ఆ వినతిపత్రాన్ని చూడగానే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఏదిఏమైనా తుమ్మల పల్లి పాఠశాలకు రావలసిన ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ విద్యావేత్త అబ్దుల్ హర్షద్, గొల్ల బాలయ్య, బంగారు అంజయ్య, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, మాణిక్య రావు, సాకాలి అంజయ్య, ఉమ్మడి మండలం సింగిల్ విండో చేర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి, ఎదిర రవి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, కాసుల బాద్ మాజీ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): కేశంపేట మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యంతో పాటు తాగునీటి సరఫరాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని, అధేవిధంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఆజం అలీ, సూపరిండెంట్ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏపిఓ అజీజ్, విద్యుత్ శాఖ సబ్‌ఇంజనీర్ సాయికృష్ణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో 169 వినాయకుల ప్రతిష్టాపన

- ఊరూర బోజ్జ గణపయ్యలకు ఘనంగా పూజలు
- గట్టి బందోబస్తు ఏర్పాటు : ఎస్ వేణుకుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అగస్టు 27):** వినాయక చవితి సందర్భంగా బుదవారం పెద్దేముల్ మండలంలో ఊరూర బోజ్జ గణపయ్యలను ప్రతిష్టించారు. పురోహితులచే ప్రత్యేక పూజలు చేయించారు. వీరాంజ నేయ స్వామి దేవాలయాలు, శివాలయాలు, ఇతర దేవాలయాలతో పాటు పలు వీధులల్లో ఏర్పాటు చేసిన వినాయక మంతపాలకు రంగు రంగుల విధిలైట్లు ఏర్పాటు చేశారు. ఉదయం , సాయంత్రం బోజ్జ గణపయ్యకు పూజలు నిర్వహించటం జరుగుతుందని వినాయక మంతపాల సభ్యులు తెలియచేశారు.మండలంలోని మంబాపూర్, పెద్దేముల్, గాజీపూర్, కందనెల్లి, ఇందూరు, మారేపల్లి, నాగులపల్లి, తట్టెపల్లి, అడ్కిచెర్ల, గోట్లపల్లి, రుద్రారం, గోపాల్‌పూర్‌తో పాటు పలు గ్రామాలల్లో పెద్ద ఎత్తున వినాయకులను ఏర్పాటు చేశారు. గణేష్ నిమర్జనం వరకు అన్ని గ్రామాలల్లో గట్టి పోలీస్ బందోబస్తు చేయడం జరిగిందని పెద్దేముల్ ఎస్ వేణుకుమార్ తెలియచేశారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో సుమారు 169 నుండి 170 వరకు వినాయకులను ప్రతిష్టించడం జరిగిందన్నారు. నవరాత్రులు సందర్భంగా గ్రామాలల్లో శాంతి భద్రతల పర్యవేక్షణకు గ్రామాలకు ప్రత్యేక పోలీస్ అధికారులను అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాలను నిర్వహించే భక్తులు శాంతి భద్రతల దృష్యా ఉత్సవ కమిటి పూర్తి బాద్యతలు తీసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల సమయంలో చూపిన ఆసక్తి వినాయకుల నిమర్జనం పూర్తి అయ్యో వరకు వారి భాద్యత ఉంటుందన్నారు. వినాయక నిమర్జనంలో డీజే అనుమతులు ఉండవన్నారు. అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేసే డీజే యజమానితో పాటు మంటపాల ఇన్‌చార్జీలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రాత్రి 10 గంటల తరువాత మంటపాల వద్ద ఉన్న మైకలను బంద్ చేయాలన్నారు. ప్రతిష్టించి నాటి నుండి నిమర్జనం అయ్యో వరకు రాత్రి సమయంలో కమిటి సభ్యులు అక్కడ తప్పకుండా అందుబాటుల్లో ఉండాలని పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సూచిస్తున్నారు.వినాయక నిమర్జానాలు పూర్తి అయ్యో వరకు మంతపాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు సహకరించాలని కోరారు.



పెద్దేముల్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



వివేకానంద కాలనిలో పూజలు చేస్తున్న భక్తులు



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

# ఊరువాడ పూజలు అందుకున్న గణనాథుడు

- వివిధ రూపాల్లో బొజ్జ గణపయ్య
- లంబోదరుడికి మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ పూజలు

**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 28)** వినాయక చవితి వేడుకలు మండల కేంద్రంలో సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఊరు, వాడల్లో గణపయ్య విగ్రహాలను ఏర్పాటు చేసి తెల్లవారుజాము నుంచే స్వామివారికి పూజలు, అభిషేకాలు చేస్తున్నారు.వివిధ రూపాలలో బొజ్జ గణపయ్య భక్తులకు దర్శనమిస్తున్నారు. పర్యావరణాన్ని రక్షించే విధంగా మట్టి వినాయక విగ్రహనికి చుట్టుపక్కల ప్రకృతి సోయగాలు ఉండేలా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...

**శ్లోకం వక్రతుండ మహాకాయబీ**
**సూర్య కోటి సమప్రభబీ**
**నిర్విఘ్నం కురుమేదేవబీ**
**సర్వకార్యేషు సర్వదా!!**



ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలకు యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ హాజరై పూజల్లో పాల్గొన్నారు.సిద్ది,బుద్ధిని ప్రసాదించే విఘ్నేశ్వర చతుర్థి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరి జీవితాలలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు,సగర సంఘం రాపోల్ రాములు, నాగారం పాండు గౌడ్ యాదయ్య, బాలు, విట్టల్, అంజి, బాలరాజ్,ముర్గేష్ పాల్గొన్నారు,

# రెవెన్యూ-భూభారతి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోండి

**: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** జిల్లాలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కులం, స్థానికత, ఆదాయం తదితర సర్టిఫికెట్ల జారీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కీసర మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులు, భూభారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా వెంటనే జారీ చేయాలని సూచించారు. కీసర డివిజన్ పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి, సంబంధిత నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు.సర్టిఫికెట్ల జారీలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిపాలన సంబంధిత ఫైళ్లు పెండింగ్ లేకుండా తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ రికార్డులు, పరిపాలన రిజిస్టర్లను సమీక్షించారు. ప్రజల ప్రయోజనార్థం నిర్ణీత కాలవ్యవధిలో సర్టిఫికెట్లు అందజేయడం తమ బాధ్యత



అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్‌డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అశ్విన్ కుమార్, ఆర్‌ఐ విశ్వనాథ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న ఫార్మసిస్ట్ విజయ్‌కు ఘన సన్మానం...



పదోన్నతిపై వెళ్తున్న విజయ్‌ని సన్మానిస్తున్న ఆస్పత్రి సిబ్బంది.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మాసిస్ట్ విజయ్ కుమార్ సీనియర్ ఫార్మసిస్ట్ గా పదోన్నతి హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రికి వెళ్తున్న సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. ప్రజలకు, తోటి సిబ్బందికి అందుబాటులో ఉండి వారితో సత్సంబంధాలు కలిగి నిత్యం సేవలు అందించే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఫార్మాసిస్టుగా విజయ్ కుమార్ అందించిన సేవలను విశేషంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ జవహర్, ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అన్నోజిగూడ బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు



వినాయకుని ప్రత్యేక పూజలలో తండా నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) :** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకునికి బుధవారం బంజారా గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా తండా పెద్దలు నానావత్ రాంసింగ్ నాయక్, నానావత్ భిక్కునాయక్, ఆంగోత్ లక్ష్మణ్ నాయక్, నానావత్ రమేష్ నాయక్, గుగులోత్ తారాసింగ్ నాయక్, విశ్లావత్ జగన్ నాయక్, నానావత్ జితేందర్ నాయక్, విశ్లావత్ రవి నాయక్, దారావత్ తౌర్య నాయక్, విశ్లావత్ రూప్ సింగ్ నాయక్, బంజారా యూత్ వ్యవస్థాపక కమిటీ సభ్యులు గుగులోత్ గోవింద్ నాయక్, నానావత్ విజయ్ సింగ్ నాయక్, నానావత్ రాకేష్ నాయక్, విస్లావత్ రాము నాయక్, ఆంగోత్ విజయ్ నాయక్, ఆంగోత్ సంతోష్ నాయక్, ఆంగోత్ వినోద్ నాయక్, నానావత్ రాజు నాయక్, విశ్లావత్ ప్రశాంత్ నాయక్, విశ్లావత్ వేణు నాయక్, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు విస్లావత్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంగోత్ ఆదిత్య, కోశాధికారి గుగులోత్ రాం తదితరులు పాల్గొన్నారు.

## యాలాలలో బొజ్జ గణపతి ప్రతిష్టాపన... ప్రత్యేక పూజల్లో పేరి రాజేందర్ రెడ్డి



**యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 28):** మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో బొజ్జగణపతి మహరాజ్ ప్రతిష్ఠాపన మహెూత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు.సిద్ది,బుద్ధిని ప్రసాదించే విఘ్నేశ్వర చతుర్థి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు ఘనంగా సన్మానించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ (చిన్న )తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుడి కరుణా, కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

– కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలంతా గణేష్ నవరాత్సోత్సవాలను కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని ఆయన కోరారు. మాడ్గుల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుడిని అదేవిధంగా మండల కేంద్రంలోని ఎస్సి, బిసి కాలనీల్లో శివపార్వతి గణేష్ ఉత్సవకమిటి, బ్రదర్స్ యూత్ గణేష్ ఉత్సవకమిటిల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ ఉత్సవమండపాలను బుధవారం స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ నేత శరత్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయా ఉత్సవకమిటిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్‌నేతను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా మాడ్గులలో గణేష్ నవరాత్రోత్సవాలను వైభవంగా జరుపుకోవడం ఆనందకరమన్నారు. భక్తిభావాల పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం వుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉత్సవకమిటిల సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అధికారులు యూరియా ఉందంటుంటే డీలర్లు లేదంటున్నారు

- యూరియా విక్రయాలపై మండల వ్యవసాయాధికారులు సమగ్రంగా పర్యవేక్షించాలి
- రాయితీ ధరలపై యూరియా దొరకక రైతులంతా ఆందోళనకు గురవుతున్నారు
- మండల రైతులందరికి సబ్సిడిపై యూరియా అందుబాటులో ఉంచి బహిరంగ విక్రయాలు జరుపాలి : బిఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28):వానాకాలం పంటల సాగుచేసిన రైతులకు రాయితీపై ప్రభుత్వం అందించే యూరియా దొరకక ఆందోళనకు గురవుతున్నారని భారత రాష్ట్రసమితి మాడ్గుల మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి అన్నారు. మండల రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటుంటే డీలర్లు మాత్రం యూరియా కొరకు వచ్చిన రైతులకు లేదని వెనక్కిపంపి తెలిసినవారికి మాత్రమే అధికధరలకు విక్రయిస్తున్నట్లు చాల గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఏమిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మండలంలో యూరియా నిల్వలు, విక్రయాలపై సంబంధితశాఖల అధికారులు యూరియా విక్రయిస్తున్న షాపుల్లో నామమాత్రపు తనిఖీలు చేపట్టకుండ ప్రభుత్వం ద్వారా రాయితీతో కూడిన యూరియాను రైతులందరికి సరఫరా చేసేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులు మండలంలోని చాల షాపుల్లో యూరియా నిల్వలు ఉన్నట్లు , ఫోటోలతో సహా ప్రకటిస్తుండగా వివిధ గ్రామాలు, తాండాల రైతులు ఆయా షాపులకు వెళ్ళిచూస్తూ ఒక్క సంచి కూడ రైతులకు కనిపించకుండ డీలర్లు దాచిపెట్టి తమకు అనుకూలంగా వున్నవారికి గుట్టుగా విక్రయిస్తున్నట్లు ఏమిరెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా మండల అధికారులు రైతులందరికి యూరియాను బహిరంగ విక్రయాల ద్వారా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## డీజే లకు పోలీసుల అనుమతులు తప్పనిసరి సీఐ జానకిరామ్ రెడ్డి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) : వినాయక నిమజ్జన ఊరేగింపులో ఎవరైనా డీజేలు వినియోగించు కొవాలంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని ఆమనగల్లు సిఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పోలీస్ సర్కిల్ పరిధిలోని తలకొండపల్లి, ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే యజమాను లు ,నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ చతిర్ధి పండుగ ఇతర కార్యక్రమాల దృష్ట్యా అనుమతి లేనిదే డీజే లను అందించవద్దని వారికి సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ధ్వని కాలుష్యానికి కారణమైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ జానకిరామ్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ డీజే వివాహకులు ఉన్నారు.

## రాయితీపై రైతులకు సాగు యంత్రాలు ఏ డి ఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 28) ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందజేస్తుందని సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి అన్నారు. ఆమనగల్లు సబ్ డివిజన్ కు మంజూరైన సాగు పరికరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతు ప్రభుత్వం రైతుల కోసం ఆమనగల్ ,కడ్తాల్ ,మాడుగుల తలకొండపల్లి గ్రామాల పరిధిలోని రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను, వ్యవసాయ శాఖ ఎస్ఎంఏఎం పథకం కింద 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను రాయితీపై వాటిని పంపిణీ చేస్తుందని చెప్పారు. ట్రాక్టర్ పనిముట్లు, బ్యాటరీ, పవర్, తైవాన్ స్ప్రేయర్ ,పవర్ టిల్లర్లు , కలుపు తీసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. రైతులు సబ్సిడీని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె సూచించారు.

## విఎన్‌రెడ్డి అండ్ సన్స్ షాపింగ్ మాల్ ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 28): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో వి యన్ రెడ్డి అండ్ సన్స్ షాపింగ్ మాల్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... షాపింగ్ మాల్ యజమాలను అభినందిస్తూ వ్యాపారం అభివృద్ధి చెంది స్థానిక ప్రజలకు ఉపయుక్తంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు వ్యాపార వర్గాలు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి స్టూడియోస్ బ్యూటీ సెలూన్ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభించిన... మాజీ మేయర్ పారిజాత





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 28):బి.యన్.రెడ్డి లోని హస్తినాపురంలో మహాలక్ష్మి స్టూడియోస్ బ్యూటీ సెలూన్, ట్రైనింగ్ అకాడమి ప్రారంభోత్సవ వేడుకలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై ఆమె చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందికొండ గీతారెడ్డి, జ్యోతి రెడ్డి, వనిపెల్లి శ్రీనివాసరెడ్డి, మిట్టమీది రూపా నరసింహారెడ్డి, మిథున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీతంగా మద్దతు తెలుపాలి



ఆమనగల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 28) ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపాలని మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాద నరసింహ అన్నారు, గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూఉపరాష్ట్రపతి కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి మద్దతుగా తెలుగు రాష్ట్రాల నుంచి ,పార్టీలకతీతంగా పెద్ద మొత్తంలో మద్దతు తెలిపి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని జస్టిస్ సుదర్శన్ రెడ్డి సేవలు దేశానికి అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ అద్యక్షులు యాట నరసింహ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ పట్టణ అధ్యక్షులు మానయ్య మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, నాయకులు కృష్ణ నాయక్ , వాటర్ బాబా, పులికంటి మైసయ్య, రహీం, శ్రీను నాయక్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల ఆధ్వర్యంలో ఘనంగా మద్దెలమ్మ పండుగ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 28): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో బుధవారం పద్మశాలీల ఆధ్వర్యంలో మద్దెలమ్మ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.వినాయక చవితి మరునాడు ప్రతియేటా నిర్వహించే ఉత్సవంలో భాగంగా హైద్రాబాద్‌లో నివాసముంటున్న గ్రామస్థులైన పద్మశాలీలు గోశిక వెంకటయ్య, తిరుపతయ్య, శీనయ్య, ఆనంద్, నర్సింహ్మా, పున్న సత్యనారాయణ, శశికళ, పున్న రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని గ్రామసమీపంలోని మద్దెలమ్మ ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీలు నర్సింహ్మా, నరేందర్, శంకర్, వెంకటయ్య, సత్యనారాయణ, అయోధ్య, చెరుకు రమేష్, బుచ్చయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో లోపలున్న సరిచేసుకోగలరు




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:28): మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు గమనించ వలసిన అవసరం ఉంది. ఓటర్ల జాబితా సవరణ లో లోపలున్న ఎడల స్థానిక పంచాయతీ కార్యదర్శి కి తెలుపాలని మండల ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఓటర్ల జాబితా ను నూతనంగా ప్రచురించారు. అందులో ఈవేని ఓటర్ల పేర్లు నమోదు కాకపోతే నమోదు చేయండి అని ఎం పి డి ఓ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 న స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో ఉదయం 11:30 గంటలకు ఓటర్ల జాబితా సవరణ పై అవగాహన సదస్సు ఉంటుందని, మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొనాలని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ కోరారు. ఒక వేళ అభ్యంతరాలు ఉంటే సంబంధిత కార్యదర్శులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్వంత ఇల్లు లేని పేదలకు 100 గజాల స్థలం ఇవ్వాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య
- కలెక్టరేట్ వద్ద ధర్నా
- కాచువాని సింగారం పట్టాలపై ప్రభుత్వానికి డిమాండ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**
స్వంత ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం వెంటనే 100 గజాల స్థలం కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, "గతంలో పట్టాలు ఇచ్చిన వేలాది పేదలు ఈరోజు కూడా ఇల్లు లేక అద్దె ఇళ్లలో జీవిస్తున్నారు. కాచువాని సింగారం గ్రామంలో 2002లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు ఇప్పటివరకు పొజిషన్ చూపించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలకు ఇళ్లు కట్టుకునే స్థలాన్ని కేటాయించాలి" అని అన్నారు.

**గత పోరాటాల ప్రస్తావన..**
1990 నుంచి 2004 మధ్య బీసీ ఉద్యమాల నాయకత్వంలో అనేక పోరాటాలు జరిగి పేదలకు ఇళ్ల పట్టాలు సాధించామన్నారు. సూరారం, న్యూ హాఫీజ్‌పేట్, హయత్‌నగర్ వంటి ప్రాంతాల్లో అప్పట్లో వేలాదిమందికి పట్టాలు ఇచ్చారని, చాలామంది ఇళ్లు కట్టుకొని హాయిగా జీవిస్తున్నారని గుర్తు చేశారు. అయితే ఘట్‌కేసర్ మండలం కాచువాని సింగారం గ్రామంలో 2002లో 1500 మందికి పట్టాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు పొజిషన్ ఇవ్వలేదని ఆరోపించారు. గ్రామస్థుల అడ్డంకుల కారణంగా పేదలు గుడిసెలు కూడా వేయలేకపోయారని, అప్పటి నుంచి అనేకసార్లు పోరాటాలు చేసినా సమస్య ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వంపై విమర్శలు..**
"ఇల్లు లేని పేదల కష్టాలు చెప్పలేనివి. ఒకవైపు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం భూములను వేలం వేసి ధనికులకు అమ్ముతోంది. ఇది అన్యాయం. ప్రభుత్వానికి భూములు అమ్మే హక్కు లేదు. ఆ భూములు పేదలకు కేటాయించాలి. లేకుంటే ప్రజలంతా తిరుగుబాటు చేయాలి" అని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.
హైదరాబాద్ మహానగరంలో దాదాపు 6 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల పేదలు అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు పేదల వెన్నుపోటు పొడుస్తున్నారు. పేదల కడుపు నింపాల్సిన చోట రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు" అని తీవ్రంగా విమర్శించారు.
ధర్నా అనంతరం బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేసి, 2002లో పట్టాలు పొందిన పేదలకు వెంటనే స్థలాల కేటాయింపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ ధర్నాలో నాగరాజు, బాకీ రవి, ములుగు నవీన్, బాకీ సోమయ్య, ఉప్పలయ్య, వెంకన్న, అయ్యన్న, ముత్తయ్య, పవన్, విష్ణు, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజలో కుమార్తె, కుమారులతో కలిసి పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**
వినాయక చవితి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి అధికార నివాసంలో జరిగిన గణపతి పూజలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్య, కుమారుడు గడ్డం ఈశ్వర్ లతో కలిసి పాల్గొన్నారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్
- లబ్ధిదారులకు మంజూరు ప్రతాలు అందజేత



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**
మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ప్రతాలను అందజేయడానికి గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ సత్య ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గోమారం రమణ రెడ్డి, సాయిపేట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ – "రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు ఎలాంటి ఆలస్యం లేకుండా విడుదల అవుతున్నాయి. లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతున్నాయి" అని తెలిపారు.
అలాగే – బేస్మెంట్ పూర్తయిన తర్వాత రూ.1,00,000, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.1,25,000, స్లాబ్ పూర్తయిన తర్వాత రూ.1,75,000, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత రూ.1,00,000 లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని ఆయన చెప్పారు.
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం మేడ్చల్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం పలు ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, మిగతా ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.అదేవిధంగా పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇళ్లు రాకపోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని, "ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళు కేటాయించేందుకు కృషి చేస్తాం" అని తోటకూర వజ్రెష్ యాదవ్ స్పష్టం చేశారు.

## వినాయక నిమజ్జన సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలి : డిసిపి కోటిరెడ్డి

- శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించిన అధికారులు



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 28):**
వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి సూచించారు. గురువారం ఆయన శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించి, వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి, శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ తదితర అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు.

**డిసిపి కోటిరెడ్డి సూచనలు**
"నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూడాలి" అని డిసిపి కోటిరెడ్డి స్పష్టం చేశారు. కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి మాట్లాడుతూ – "నిమజ్జనానికి వచ్చే వాహనాలు కేటాయించిన ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలి. నీటిమట్టం ఎక్కువగా ఉన్నందున ప్రజలు నేరుగా చెరువులోకి దిగకుండా, విగ్రహాలను మున్సిపల్ సిబ్బందికి అందజేయాలి. పూజా సామాగ్రిని చెరువులో వేయకుండా ప్రత్యేక డ్రమ్ముల్లో వేయాలి. చెరువు పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడింది. అలాగే పోలీస్ సూచనలు తప్పనిసరిగా పాటించాలి" అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసీపీ బాల గంగిరెడ్డి, శామీర్‌పేట ఎస్‌హెచ్‌ఓ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, డి. సునీత, భాగ్యనగర్ ఉత్సవ సమితి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కో%–%కన్వీనర్ నూనె ముంతల రవీందర్ గౌడ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి శామీర్‌పేట మండల కన్వీనర్ శ్రీనివాస్ బిల్లాతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటర్ల జాబీతల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు...

## – పెద్దేముల్ పంచాయతి కార్యదర్శి లాలప్ప

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అగష్టు 28)**
ఈ నెల అగష్టు 30 తేది వరకు ఓటరు జాబీతాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ప్రభుత్వం ఆవకాశ ఇచ్చిందని, ఎవరైన మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకుంటే పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబీత లీస్టు వేయడం జరిగిందని, ఏ మైన జాబీతల్లో చేర్పులు, మార్పులు చేసుకోవాలంటే ఈ అవకాశంను సద్విని యోగం చేసుకోవాలని పెద్దేముల్ పంచాయతి కార్యదర్శి లాలప్ప తెలియచేశారు. గురువారం పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయంలో ఓటరు జాబీత లీస్టును పబ్లిక్ చేయడం జరిగిందని, ఏ మైన అవక తవకలు, మార్పులు చేర్పులు ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శిని కలసి సరి చేసుకోవచ్చని అధికారులు తెలియ చేశారు.ఈ నెల 30 తేది తరువాత ఏ లాంటి మార్పులు చేయడానికి ఆవకాశం ఉండదని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్‌రెడ్డి,ప్రవీన్‌కుమార్, శీబ్లీ, గ్రామ పంచాయతి మాజీ వార్డు సభ్యుడు నర్సిములు, గ్రామస్థులు నర్సింహరెడ్డి, పూరుగూర్తి నర్సిరెడ్డి, సాన్నెం శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.




పెద్దేముల్ జీపీలో ఓటరు జాబీత లీస్టును ఏర్పాటు చేస్తున్న కార్యదర్శి లాలప్ప